01 page 6_01 page 6.qxd 06-04-2026 PM 10:41 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
7 ఏప్రిల్ 2026 మంగళవారం పేజీలు 4

భయపెడుతున్న బడి- ఎండలో విద్యార్థుల పరీక్షలు

: ఆకస్మికంగా ఎంపి బైరెడ్డి శభరి తనిఖీ- డిఈఓపై ఆగ్రహం

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :
జూపాడుబంగ్లా మండలంలోని తర్తూరులోని ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల (స్పెషల్ స్కూల్) శిదిజలావస్థకు చేరుకుంది. ఎపుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఉంది. దీంతో విద్యార్థులు ,ఉపాధ్యాయులు బిక్కుబిక్కుమంటూ తరగతి గదుల్లో కాలం వెల్లదీస్తున్నారు. ఈ పాఠశాలలో రెండు తరగతి గదులు ఉన్నాయి. వీటిలో ఒక గది పైకపు పెచ్చులూడి పడుతుండడంతో మరో గదిలో ఇద్దరు ఉపాధ్యాయులు ఐదు తరగతుల విద్యార్థులకు చదువు చెప్పడం జరుగుతుంది. తరగతి గదులు లేకపోవడంతో సోమవారం వార్షిక పరీక్షలు చెట్టు కింద చాలిచాలని నీడలో పరీక్షలు వ్రాస్తున్నారు. నంద్యాల పార్లమెంట్ ఫ్లోర్ లీడర్, ఎంపి బైరెడ్డి శబరి సోమవారం శ్రీరంగనాధ స్వామి దర్శనానికి వచ్చారు. ఎస్సీ కాలనిలోని పాఠశాల శిధిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు అరుబయట ఎండలో పరీక్షలు వ్రాస్తున్నారని గ్రామస్థులు ఎంపి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేశారు. శిదిజలావాస్థకు చేరుకున్న తరగతి చూసిన ఎంపి స్వయంగా తన సెల్‌ఫోన్లో గది పైకపు పెచ్చులూడిన దృశాలను చిత్రికరించారు. అనంతరం ఆమె డిఈఓతో ఫోన్లో మాట్లాడుతూ ఎందుకు శిదిజలావస్థకు చేరుకున్న పాఠశాలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు సంబందించిన నివేదికను రెండురోజుల్లో తనకు అందజేయాలని డిఈఓను ఆదేశించారు. అనంతరం ఎంపి ఎండలో పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులను చూసి చల్లించిపోయారు. ఈ

విషయాన్ని విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పాఠశాలకు అదనపు తరగదులు మంజూరు చేయించడం జరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లైయి డైరెక్టర్ మహేశ్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మెన్ దాసి సుదాకరరెడ్డి, టిడిపి నాయకులు కాకరవాడ చిన్న వెంకట స్వామి, మాజీ జెడ్పిటిస్సీ నాగేశ్వరావు,శివచంద్రుడు, బాలనారాయణ గౌడు, షర్ఫుద్దీన్, రశీద్‌మియ్యా పాల్గొన్నారు.

కాల్వబుగ్గ బుగ్గ ఆలయ చోరీ.. కేసులో.. రికవరీ ..!

: ఇద్దరు అరెస్ట్, 4 కిలోల వెండి స్వాధీనం
: మొత్తం 10 కిలోల వెండి దొంగతనం - 4 కిలోలు రికవరీ
: మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు

కర్నూలు, ఏప్రిల్ 06,ప్రభాతవార్త:
కాల్వబుగ్గలోని శ్రీ భ్రమరాంబ బుగ్గ రామేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన చోరీ కేసును కర్నూలు జిల్లా పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ కేసులో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు 4 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈ దేవాలయంలో 16/17 మార్చి 2026 రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు కోసి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనపై కర్నూలు తాలూకా రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా మహారాష్ట్రలోని పుణెకు చెందిన అర్జున్ పూనం కుంబ్లర్, చించ్వడ్‌కు చెందిన అక్షయ్ జైసింగ్ తాకూర్‌లను ఏప్రిల్ 5 సాయంత్రం అరెస్ట్ చేశారు. నిందితులు మరో ముగ్గురు సహచరులతో కలిసి ముందుగా రెక్కీ చేసి, రాత్రి సమయంలో ఆలయాల తాళాలు కట్ చేసి చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. ఈ గ్యాంగ్ మొత్తం 10 కిలోల వెండి దొంగతనం చేయగా, ఇప్పటివరకు 4 కిలోల వెండి మాత్రమే రికవరీ చేయగలిగారు. మిగిలిన వెండి వస్తువుల కోసం, అలాగే పరారీలో ఉన్న ముగ్గురు నిందితుల అరెస్టు కోసం మూడు ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. నిందితుల వద్ద నుండి వెండి నాగాభరణం ముక్కలు, వెండి సింహం విగ్రహ భాగాలు, అమ్మవారి పీటం ముక్క, ధారాపాత్ర వంటి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే చోరీకి ఉపయోగించిన బోల్ట్ కట్టర్, స్క్రూ డ్రైవర్లు, గ్లౌజులు, మారుతి సుజుకి వాగన్ ఆర్ వాహనం, మొబైల్ ఫోన్లు కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టోల్ గేట్ల సీసీటీవీ ఫుటేజీలు, ఇతర సాంకేతిక ఆధారాలను విశ్లేషించి ఈ కేసును పోలీసులు ఛేదించారు. అదనంగా, నిందితులు గూగుల్ మ్యాప్స్ సహాయంతో ఆలయాల లొకేషన్లను గుర్తించి, పథకం ప్రకారం చోరీలు చేసినట్లు బయటపడింది. ఈ కేసును వేగంగా ఛేదించిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించి, వారికి రివార్డులు అందజేశారు.

బ్లాక్‌లో..గ్యాస్..!

- ధరలు పెంచిన హోటళ్లు
- రూ. 40 దోశ రూ.60.. రూ.10 కర్రీ ప్యాకెట్ రూ.20
- మొబైల్ టిఫిన్ సెంటర్లలో ఇష్టారాజ్యంగా ధరలు
- గ్యాస్ కొరతే ప్రధాన కారణమంటున్న హోటల్లు
- ధరల కంట్రోల్ పై చేతులెత్తేసిన అధికారులు
- ప్రజల్లో పెరుగుతున్న అసహనం

• వివరాలు 2లో

బ్లాక్ మార్కెట్లో గ్యాస్ కొంటున్నాం.. అందుకు మేము అదనంగా డబ్బు చెల్లిస్తున్నాం.. కావున వినియోగదారుడు కూడా తమకు సహకరించి.. అదనంగా డబ్బు చెల్లించాలని హోటల్ నిర్వాహకులు పబ్లిక్ గా చెబుతున్నారు.. బ్లాక్ మార్కెట్ కారణం హోటల్‌లపై ఒక్క రూపాయి భారం పడితే.. దాన్ని సాకుగా చూపించి వినియోగదారుడి నుంచి పది రూపాయలు పిండుకుంటున్నారు. మరి అధికారులు ఏం చేస్తున్నారు... బ్లాక్ మార్కెట్ గాళ్ళకు అండగా ఉంటున్నారా.. లేక గ్యాస్ బ్లాక్ మార్కెట్ పేరుతో అదనంగా ధరలు పెంచిన హోటళ్లకు అండగా నిలుస్తున్నారా.. అర్థం కావడం లేదు. కానీ కామన్ మెన్ మాత్రం హోటల్ల బాదుడుకు బెంబేలెత్తిపోతున్నాడు. అసలు హోటళ్లల్లో పెంచిన ధరలను నియంత్రించాల్సిన అధికారులు తమకు సంబంధం లేదని.. ఆ విషయంలో తమకు ఎలాంటి ఆదేశాలు లేవని చేతులెత్తేస్తున్నారు. దీంతో ప్రజల్లో ప్రభుత్వ పనితీరుపై తీవ్ర అసహనం వెల్లువెత్తుతోంది..!

కర్నూలు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :
యుద్ధం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడింది. ఆ కొరతను కమర్షియల్స్ సిలిండర్ల వైపు ప్రభుత్వం మళ్లించింది. దీంతో డొమెస్టిక్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారు. ఆ బ్లాక్ మార్కెట్ ను అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారు. ఎక్కడ అమ్ముతున్నారు చెప్పండి.. మేము పట్టుకుంటాం అంటారే.. కాని.. హోటల్లో ఉన్న గ్యాస్ ఎక్కడ కొన్నారు.. అనే విషయాన్ని పరిశీలించారు. పరిశీలిస్తే, బ్లాక్లో హోటల్ వాళ్లకు అమ్మిన వారి వివరాలు బయటకు వస్తాయి. అలా బయటకు వస్తే..

శ్రీ రంగనాధుని సన్నిధిలో.. ఎంపి బైరెడ్డి శబరి



జూపాడుబంగ్లా, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :
నంద్యాల పార్లమెంట్ సభ్యులు, నంద్యాల పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సోమవారం శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆమెకు దేవాదాయ శాఖ ఈఓ సాయిక కృష్ణ, అర్చకులు పూర్ణకుంభంతో సంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు. గణపతి పూజ అనంతరం శ్రీ స్వామి, అమ్మ వారి పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈఓ స్వామి వారి ప్రసాదం,చిత్రపటాన్ని ఎంపికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లైయి డైరెక్టర్ మహేశ్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మెన్ దాసి సుదాకరరెడ్డి, టిడిపి నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ జెడ్పిటిస్సీ నాగేశ్వరరావు,శివచంద్రుడు, బాలనారాయణ గౌడు, షర్ఫుద్దీన్, రశీద్‌మియ్యా తదిరులు పాల్గొన్నారు.

మసీదులో జరిగిన అక్రమాలను.. బయట పెడతాం..!

: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

ఆదోని ఏప్రిల్ 6 ప్రభాతవార్త :
ఆదోని పెద్ద మసీదు లో జరిగిన అక్రమాలను సరిచేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. సోమవారం వక్ఫ్ బోర్డు అధికారితో కలిసి ఆదోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జామియా మసీదు ఆస్తులపై వివాదం తలెత్తింది. మసీదు ఆస్తుల నుండి

వచ్చే ఆదాయాన్ని అక్రమంగా వినియోగిస్తున్నాడని సొదీ రౌఫ్‌పై స్థానిక ఎమ్మెల్యే తీవ్ర ఆరోపణలు చేశారు.సొదీ రౌఫ్ చేస్తున్న అక్రమాలను త్వరలోనే బయటపెడతాం. జామియా మసీదు ఆస్తులు విస్తారంగా ఉన్నాయి. ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయాన్ని దోచుకుంటున్నాడు" అంటూ ఎమ్మెల్యే ఘాటు వ్యాఖ్యలు చేశారు. పూర్తిస్థాయిలో విచారించి త్వరలోనే ఆయన అక్రమాలను బయట పెడతామని ఆయన పేర్కొన్నారు.

కర్నూలులో.. చలివేంద్రాల ప్రారంభం

: మంత్రి టీజీ భరత్ గుప్తా

కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త :
కర్నూలు నగరంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పలు ప్రాంతాల్లో చలివేంద్రాల ఏర్పాటు కార్యక్రమం ప్రారంభమైంది. వడ్డగిరి రామాలయం సమీపంలో మంత్రి టీజీ భరత్ గుప్త చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తారనాథ్ శ్రీనివాసులు చిన్నమ్మ మహేష్ అబ్బాస్ పాల్గొనడం జరిగింది నగరంలోని పలు వీధుల్లో కూడా చలివేంద్రాలు ప్రారంభించారు. ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ముఖ్య ఉద్దేశ్యంగా ఈ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవికాలంలో ఎక్కడైనా నీటి కొరత లేకుండా మున్సిపాలిటీ, ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో నగరమంతటా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు వీటి వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు

ప్రజాసమస్యల పరిష్కారంలో.. నిర్లక్ష్యం వద్దు

: పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదులపై స్పష్టత ఇవ్వాలని ఆదేశాలు
; నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరి

కర్నూలు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త :
ప్రజాసమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు మరింత శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. పిటిషనర్లకు ఇచ్చే ఎండార్స్‌మెంట్ స్పష్టంగా లేకపోవడం వల్ల సంతృప్తి శాతం తగ్గుతోందని పేర్కొన్నారు. సమస్య పరిష్కారం సాధ్యంకాని పరిస్థితుల్లో కూడా కారణాలను స్పష్టంగా వివరించి, పిటిషనర్లకు అర్థమయ్యేలా తెలియజేయాలని సూచించారు. ప్రత్యేకంగా రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ఫిర్యాదులు అందిన వెంటనే పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. గడువు ముగిసే చివరి నిమిషంలో చర్యలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఫిర్యాదు అందిన వెంటనే పిటిషనర్‌తో మాట్లాడి సమస్య స్వరూపాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఒక సర్వేయర్ ఐదు మంది పిటిషనర్లకు సర్వే నిర్వహించినప్పటికీ సర్టిఫికేట్లు ఇవ్వక పోవడంతో అతని ఇంక్రిమెంట్లు నిలిపివేసినట్లు తెలిపారు. పనిలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రీఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ కేసుల శాతం పూర్తిగా తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ. సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

డోన్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త :
జాతీయ బిజెపి పార్టీ 46 సంవత్సరాలు పూర్తి చేసుకుని 47 వ సంవత్సరంలో కడిగిపెడుతున్న సందర్భంగా సోమవారం మన ఊరు మన జెండా అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు పివీఎం మాధవ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు సహకారంతో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణ ఆధ్వర్యంలో బిజెపి యువ మోర్చా నాయకులు కొట్టే మల్లికార్జున ఆధ్వర్యంలో పట్టణంలోని బిజెపి జెండాను ఆవిష్కరించారు సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే తిరుగులేని పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించడం బిజెపి నాయకులలో ఉత్సాహం నింపడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు అదేవిధంగా రాబోయే రోజులలో అసెంబ్లీలో సీనియర్ బిజెపి నాయకులు యువమోర్చా నాయకులు కార్యకర్తలు అభిమానుల సహకారంతో డోన్ అసెంబ్లీలో బిజెపి పార్టీని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో 80ఫిర్యాదులు

- ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు : జిల్లా ఎస్పీ

నంద్యాల హాస్పటల్,ఏప్రిల్ 6,ప్రభాతవార్త:
జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్‌సెల్) ద్వారా జిల్లా ఎస్పీ సునీల్ షౌరాఫ్ కు 80 ఫిర్యాదులు అందాయి. ఈ సంధర్భంగా జిల్లా నలుమూల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కారించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిదిలో ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చేపాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించరాదని సంభంధిత అధికారులను ఆదేవించారు. ఫిర్యాదులలో బస్సులలో జరిగిన దొంగతనాలు, ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బు తీసుకున్న కేసులు, కొండారెడ్డి అనే వ్యక్తి దగ్గర రూ.25 లక్షలకు వరికోత మిషన్ కొన్నానని ఇంత వరకు దానికి సంభంధించిన స్పేర్ సామాన్లు ఇవ్వలేదని, నెహ్రూనగర్‌కు చెందిన వంశీకుమార్‌రెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. మాజీ సైనిక ఉద్యోగి ప్రసాద్‌రావు తన భూమని ఇతరులకు ఆన్‌లైన్ చేశారని సంభిందిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, దీనిపై కలెక్టర్‌కు, ఉప ముఖ్యమంత్రికి, ఏపి రెవిన్యూశాఖ మంత్రికి అందరికి చెప్పుకున్న తన గోడు పట్టించుకోవడంలేదని ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంధించడమే.. ప్రభుత్వ లక్ష్యం

నందికొట్కూరు,ఏప్రిల్ 6,ప్రభాతవార్త:
రాష్ట్రంలో ప్రతి ఒక్కరి మెరుగైన వైద్య సేవలు అంధించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. సోమవారం పట్టణంలోని బి.ఆర్.ఆర్. నగర్‌లో రూ.కోటి రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ భవనానికి ఎమ్మెల్యే భూమి చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రభుత్వం విద్యకు, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పట్టణంలో ఇప్పటికే ఒక అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని పట్టణంలో మొత్తం మూడు అర్బన్ హెల్త్ సెంటర్లు మంజూరు అయ్యాయని

ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి, మండల టిడిపి కన్వీనర్ మాండ్ర శివానందరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మురుజావలి, పట్టణ టిడిపి అధ్యక్షుడు బాస్కర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మీనాక్షిదేవి, గోవర్ధన్, గిరి, అధికారులు పాల్గొన్నారు.,

సమాజ అభివృద్ధిలో.. మహిళ కీలక పాత్ర పోషించాలి

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త :
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని ర్నాభూపాల్ రెడ్డి అధ్యక్షతన జిల్లా మహిళా విభాగం ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మరియు రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి హాజరై మహిళా శక్తి సాధికారతపై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. మహిళలు రాజకీయాల్లో మరింత చురుకుగా పాల్గొని సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్వీ విజయ మనోహరి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మహిళా విభాగం కీలక శక్తిగా నిలుస్తుందని, మహిళలకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించేందుకు పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో గాజుల శ్వేతారెడ్డి (జోనల్ ప్రెసిడెంట్), సుజాతమ్మ (నంద్యాల జిల్లా అధ్యకురాలు), వైజా అరుణ (రాష్ట్ర సెక్రటరీ), సిద్ధారెడ్డి రేణుక (కర్నూలు జిల్లా మహిళ అధ్యక్షురాలు మాజీ డిప్యూటీ మేయర్), శశికళ (జనరల్ సెక్రటరీ) మరియు పార్టీ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బిజేపి పార్టీ అవిర్భావ వేడుకలు.. జిల్లా వ్యాప్తంగా జెండాను అవిస్కరన : అబిరుచి మధు

నంద్యాల, ఏప్రిల్ 6, ప్రభాతవార్తప్రతినిధి : బారతీయ జనతాపార్టీ అవిర్భవ దినోత్సవ వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. 1980లో అటల్‌జీ ఈ పార్టిన మొదట ప్రారంబించారు. నాటి నుండి దిన దినాబివృద్ధిచెందుతూనేడు దేశంలోనే తిరుగులేనిపార్టిగా అవతరించింది. నేటి ప్రదానిని నరేంద్రమోడీ సారథ్యంలో అగ్రరాజ్యాలకు దీటు గా బారత్ వెలుగుంది. 1980 ఏప్రిల్ 6వ తేదిన ఏర్పాటు కావడముతో నేడు ఇండియా అంతాట బిజేపి పార్టి పండుగ చేసుకుంది. ఇందులో బాగంగా నంద్యాల జిల్లా అద్యక్షులు అబిరుచి మదు నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా పండుగను చేసుకున్నారు. నంద్యానియోజక వర్గంలోని గోస్పాడు మండలంలోరని యాలూరు,. బివినగరు, యం.కృష్ణాపురము, రాయపాడు గ్రామాల్లో అబిరుచి మదు జెండాను అవిస్కరించారు. ఈ వేడుకులకు మాజీ మంత్రి జమ్మలమడు శాసన సభ్యులు అదినారాయణరెడ్డి అకర్షినియంగ నిలిచారు. ఈసందర్భముగా జిల్లా అద్యక్షులు మధు మాట్లాడుతూజిల్లా మొత్తం 100 గ్రామాల్లో జెండాను అవిస్కరించామని చెప్పారు.

బ్లాక్‌లో..గ్యాస్..!

(మొదటి పేజీ తరువాయి) : అధికారులు బ్లాక్లో సిలిండర్లు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి. అలా చర్యలు తీసుకుంటే.. కొందరు అధికారులు ఆదాయానికి గండి పడుతుంది.. గ్యాస్ సరఫరా లేదు కావున బ్లాక్ లో గ్యాస్ కొంటున్నాం, అందుకే ధరలు పెంచామని హోటల్ రంగం లో చాలామంది స్పష్టంగా చెబుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో సాధారణ పౌరులు అధిక ధరలను కూడా తప్పక భరిస్తున్నారు. అంటే బ్లాక్ మార్కెట్లో గ్యాస్ అమ్ముతున్నారని హోటల్ నిర్వాహకులు స్పష్టంగా చెబుతున్నారు. బ్లాక్ లో అదనపు చెల్లించే అదనపు ధరల కారణంగా ఆహార పదార్థాల ధరలు పెంచామని చెబుతున్నారు. అయితే గ్యాస్ సిలిండర్ కు చెల్లించే అదనపు ధర రూ.వెయ్యి అయితే ఆహార పదార్థాల ధరల పెంపుతో నాలుగు వేల నుంచి 5 వేల రూపాయల వరకు హోటల్ నిర్వాహకులు దండుకుంటున్నారు. అంటే బ్లాక్ మార్కెట్ పేరుతో గ్యాస్ ఏజెన్సీ వారికి వెయ్యి రూపాయల లాభం వస్తే... హోటల్ వాళ్లకు బ్లాక్ మార్కెట్ ధర ఫోను మూడు నుంచి నాలుగు వేలు అదనపు ఆదాయం వస్తుంది. ఇదంతా కామన్ మ్యాన్ నెత్తిన పడుతుంది. దీంతో గ్యాస్ కొరత భారం రూపాయి అయితే పది రూపాయలు వసూలు చేస్తున్నారని జనం వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితులలో అధికారులు స్పందించి ఆయా హోటల్లో ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. సాధారణ ధరలతో పాటు గ్యాస్ అధిక ధర ఎంత ఉంటే అంతవరకు తీసుకోవచ్చు కానీ... అంతగా మించి ధరలు పెంచడం సరికాదని.. గ్యాస్ బ్లాక్ మార్కెట్ కారణం చూపుతూ.. ఇలా దోపిడీ చేయడం తగదని పలువురు చెబుతున్నారు. అయితే గ్యాస్ బూచితో ధరలు పెంచి దోపిడీ చేస్తున్న హోటల్లను నియంత్రించే వారెవరు అనే విషయంలో స్పష్టత లేదు. సాధారణంగా పౌరసరఫరాల శాఖ గ్యాస్ సిలిండర్లు అక్రమ అమ్మకాలను నియంత్రించాలి. వారు ఆహార పదార్థాల ధరలను నియంత్రించడం తమ పని కాదు అంటున్నారు. ధరకు తగ్గ క్వాంటిటీ ఇవ్వాలని చెప్పే తూనికలు కొలతల శాఖ ఈ బ్లాక్ మార్కెట్ కారణంగా పెరిగిన ధరలను నియంత్రించే అధికారం తమకు లేదంటున్నారు. ఇక అన్నింటికీ ముందుండాల్సిన రెవెన్యూ అధికారులు, అంటే మండల తాసిల్దార్ ఆధ్వర్యంలోని కమిటీలు ఈ బ్లాక్ మార్కెట్ కారణంగా పెరిగిన ధరలను గుర్తించడం లేదు. దీంతో గ్యాస్ కొరతను సాకుగా చూపించి దోచుకోవడం పెరిగిపోయింది. ఏ అధికారి ఈ విషయంలో స్పందించాలో జిల్లా యంత్రాంగం నిర్ణయించాల్సిన అవసరం ఉంది.

8న మండల సర్వసభ్య సమావేశం

హాలహర్వి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త; స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 8న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వరలక్ష్మి సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీపీ నెట్టికంటమ్మ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరుగుతుందన్నారు. విద్య, వైద్యం, తాగునీరు తదితర సమస్యలపై సమీక్షించడం జరుగుతుంద న్నారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు.

భూ రీ సర్వే సమస్యలను పరిష్కరించాలి

దేవనకొండ, ఏప్రిల్ 06, ప్రభాతవార్త; ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న భూ రీ సర్వే ప్రక్రియలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం మండల నాయకులు వై.శేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐకేఎస్ జిల్లా సమితి పిలుపు మేరకు దేవనకొండ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో పారదర్శకత లోపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సాగులో ఉన్న వాస్తవ విస్తీర్ణానికి అనుగుణంగా సరిహద్దులు నిర్ణయించాలని, ఎక్కడా భూమి తగ్గకుండా చూడాలని కోరారు. సాగులో ఉన్న భూమి విస్తీర్ణం పెరగకుండా, తగ్గకుండా శాస్త్రీయంగా కొలతలు వేయాలన్నారు. రైతు కోరిన వెంటనే పొలం సరిహద్దులను చూపి వాటికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతు సంఘం నాయకులు ఆంజనేయ, వీరాంజి, విజయభాస్కర్‌రెడ్డి, రామాంజనేయులు, భాస్కర్, శ్రీనివాసులు, కోదండ రంగన్న, నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం..!

- మాజీ కౌన్సిలర్ లలితమ్మ - బీజేపీ జెండా ఆవిష్కరించిన మాజీ కౌన్సిలర్

ఆదోనిటౌన్, ఏప్రిల్ 06, ప్రభాతవార్త; ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చేతులమీదుగా జెండాను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ బీజేపీపార్టీ ఆవిర్భవించినప్పటినుంచి ప్రజల ఆదరణ పొందుతూ ముందుకెళ్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూటమి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు. దేశాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. బీజేపీతోనే రాష్ట్రాలు, దేశం అభివృద్ధి చెందుతాయ్నారు. ఆదోని నియోజక వర్గ అభివృద్ధికి బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి కృషి చేస్తున్నారన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి పల్లెల్లో దాదాపు 16 కోట్లు నిధులతో రోడ్లు, డ్రైనేజీలు వేయించడం జరిగిదమ్మ లలితమ్మ వివరిం చారు. సౌత్ జోన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు మహబూబ్‌బాషా,సౌత్ జోన్ బీజేపీ మండల ఉపాధ్యక్షు రాలు నూర్జహాన్,సౌత్ జోన్ బీజేపీ సెక్రటరీ పరశురాముడు,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊటకొండ కాదు..కంపు కొండ : డ్రైనేజీ వ్యవస్థ నిల్..

ప్యాపిలి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : పల్లె సీమల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా గ్రామాలు ఉన్నాయి. పల్లె సిమలలో కనీసం పరిశుభ్రత కార్యక్రమాలు కూడా సక్రమంగా నిర్వహించలేదు దుస్థితిలో అధికార గణాలు ఉన్నాయి. గ్రామాలలో ఏర్పాటుచేసిన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి మురికి కూపాలుగా తాండవిస్తున్నాయి. మరికొన్ని గ్రామాల్లో అయితే డ్రైనేజీ కాలవలే కనిపించవు. ఇళ్ల నుండి వచ్చే మురికి నీరు రోడ్డుపై నదిలా ప్రవహిస్తున్న దృశ్యాలు ప్రజలకు నిత్యం కనిపిస్తాయి. కానీ అధికారులకు మాత్రం కనిపించకపోవడం విశేషం. మండలంలోని గ్రామాలలో నెలకొన్న డ్రైనేజీ వ్యవస్థ దుస్థితిపై ప్రభాతవార్త కథనం. మండలంలోని ఊటకొండ గ్రామంలో వీధులు కంప కొడుతున్నాయి. గ్రామంలో ఉన్న డ్రైనేజీ కాలువలను మురికి నీటితో నిండిపోయి నెలలు గడుస్తున్నప్పటికీ శుభ్రం చేయడం లేదని ప్రజలు తెలిపారు. బోయ వీధిలోని డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయకపోవడం వల్ల దుర్వాసనతో కంపు కొడుతున్నాయని కాలనీకి చెందిన లక్ష్మీదేవి తెలిపారు. గ్రామానికి నాయకులు రావడం పోవడం తప్ప కనీసం కాలువలను కూడ శుభ్రం చేయడం లేదని వాపోయారు. కాలువలు నిండి పోయి మురికి నీరు రోడ్డుపై ప్రహరిస్తూ దోమలకు నిలయాలుగా మారి అంటువ్యాధులను వ్యాపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించిన సమయంలో కూడా రోడ్డుపై మురికి నీరు ప్రవహిస్తున్నప్పటికీ అధికారులకు పట్టించుకోకుండా ముందుకు వెళ్లిపోయారని గ్రామ ప్రజలు చెప్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ ఇట్లా ఉంటే రోగాలు రావా సార్ అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలోని డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించాలని ప్రజలు కోరారు.

బిజెపి జెండా.. దేశ ప్రజలకు అండ..

ప్యాపిలి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : బిజెపి జెండా దేశ ప్రజలకు అండ అని నంద్యాల జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు కేసీ మద్దిలేటి, ప్యాపిలి మండల బిజెపి అధ్యక్షులు కేబి.దామోదర్ నాయుడు, యువ మోర్చా ప్యాపిలి మండలం అధ్యక్షులు శివ కేశవులు అన్నారు . భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో మొట్టమొదటిసారి యువ మోర్చా అధ్యక్షులు శివ కేశవ ఆధ్వర్యంలో జండా కట్టను ఏర్పాటు చేసి,పతాకావిష్కరణ గావించారు యువమోర్చా అధ్యక్షులు శివకేశవ మాట్లాడుతూ దేశాభివృద్ధికి కట్టుబడిన పార్టీ బిజెపి పార్టీ అని విప్లవాత్మక నిర్ణయాలతో పిఎం నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉంచారని తెలిపారు. అమరావతి నిర్మాణంతో సహా ఏపీ అభివృద్ధికి తమ ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు..

ఎస్బీఐ ఏటీయం పక్కన మంటలు తప్పిన ప్రమాదం

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 6, ప్రభాతవార్తః కొలిమిగుండ్లలో ఎస్బిఐ కింద ఉన్న ఏటీఎం గోడపక్కల మంటలు లేవడం సైరన్ మోగి ప్రజలను అప్రమత్తం చేశాయి. ప్రజలందరు స్పందించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. చెత్తచేదారం ఉండడంతో ఈ మంటలు చెలరేగినట్లు విశ్వసనీయ సమాచారం..

చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం

ఆదోనిటౌన్, ఏప్రిల్ 06, ప్రభాతవార్త; చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని ఆదోని డిప్యూటీ డీఈఓ రాజేంద్రప్రసాద్, టూటౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ నాజీర్ అండ్ ఆదోని టీడీపీ యూత్ లీడర్ మారుతినాయుడు పేర్కొన్నారు. సోమవారం ఏజీఎం రమేష్‌కుమార్ అండ్ క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్‌బాషా ఆధ్వర్యంలో సోమవారం ఆదోని పట్టణంలో నారాయణ పాఠశాల మొదటి వార్షికోత్సవ వేడుకలను మున్సిపల్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదోని డిప్యూటీ డీఈఓ రాజేంద్రప్రసాద్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ నాజీర్ అండ్ ఆదోని టీడీపీ యూత్ లీడర్ మారుతినాయుడు, టూటౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. నారాయణ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడం అభినందనీయమన్నారు. నారాయణ పాఠశాల మొదటి వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. విద్యా సంవత్సరం మనకు ఎన్నో విజయాలను, జ్ఞాపకాలను అందించిందన్నారు. చదువులోనే కాకుండా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ ఎం.అన్వర్‌బాషా, స్పోర్ట్స్ ఆర్ అండ్‌డీ అరుణ్‌పవన్, హైస్కూల్ జెడ్‌సీ శ్రీహరిరెడ్డి, ఈ ఛాంప్స్ ప్రియాంక, అండ్ ఈజెడ్‌సీ జైబా, ఏజీఎం అనలలిస్ట్ పవన్, సాఫ్ట్ స్కిల్స్ ఆర్ఎస్‌టీప్రపకాష్, ఐటీ టీం లీడర్ శివ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ ఉమామహేశ్వర స్వామి వారికి వైభవంగా పల్లకి సేవ

బనగానపల్లె, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: మండలంలోని యాగంటి ఎర్రమల కొండల్లో వెలసిన శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం సందర్భంగా స్వామి అమ్మవార్ల పల్లకి మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రదోషకాలంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, స్వామి వార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకిలో కూర్చోబెట్టి నంది మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా, వైభవోపేతంగా పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి డి. పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బండి మోళీశ్వర రెడ్డి, పాతపాడు మాజీ సర్పంచ్ మహేశ్వర రెడ్డి పాల్గొన్నారు. అలాగే ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, దేవేంద్ర శర్మ, రాఘవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మలతో పాటు ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

సిపిఐ నాయకులుపై బెదిరింపులు ఆపి నష్టపోయిన రైతులకు న్యాయం చేయండి

డోన్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ యజమాన్యం సిపిఐ నాయకులుపై బెదిరింపులు ఆపి ఫ్యాక్టరీవల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య డిమాండ్ చేశారు సోమ వారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యం వలన చుట్టుప్రక్కల పండ్లు తోటలు వాణిజ్య పంటలు ఆహారపు పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు పెట్టుబడి పెట్టి నష్టపోయి ఫ్యాక్టరీ యజమాన్యానికి మొరపెట్టుకున్న ఫ్యాక్టరీ వాళ్లు పట్టించుకోకపోవడంతో సిపిఐ పార్టీని రైతులు ఆశ్రయించడం జరిగినది రైతు సంఘం ఆధ్వర్యంలో అనేకసార్లు తాసిల్దార్ అగ్రికల్చర్ కార్యాలయాలకు ముందు ఆందోళన చేసాం వినతి పత్రాలు ఇచ్చాం కలెక్టర్ గారిని కలిసాం మంత్రి గారిని కలిసాం కానీ రైతులకు మాత్రం నష్టపరహారం ఇవ్వకుండా అధికార పార్టీ అండతో బెదిరించాలని పోలీసులతో సిపిఐ నాయకులను బెదిరించడం నోటీసులు ఇవ్వడం హెచ్చరించడం చర్చల పేరుతో కాలియాపన చేయడం కార్పొరేట్లు కపటబుద్ధి చూపించారు. తప్ప రైతులకు న్యాయం అదేవిధంగా నష్టపోయిన రైతు కుటుంబం లోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆలోచన చేయకపోవడం చాలా బాధాకరమన్నారు ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్య వ్యక్తులను రైతు మేలుకోరే సిపిఐ ఏఐటీయూసీ ప్రజా సంఘాలను కలుపుకొని సమరశీల పోరాటాల ద్వారా రైతులకుఅండగా న్యాయం జరిగేంతవరకు పోరాడతామని సుంకయ్య హెచ్చరించారు.

భూ సర్వేను సక్రమంగా నిర్వహించాలి..

ఆదోని విద్య, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న భూ సర్వేను సక్రమంగా నిర్వహించాలని త్వరగా చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపుమేరకు ఈరోజు ఆదోని మండల కార్యాలయం ముందు ఏపీ రైతు సంఘం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి స్థానిక ఎమ్మార్వో వినతి పత్రం ఇచ్చింది రైతులు సాగులో ఉన్న భూమికి కొలతలకు తేడాలు వచ్చి రైతుల మధ్య విభేదాలు సృష్టించవద్దని వారు కోరారు వాస్తవిక విస్తీర్ణానికి కొలతలకు వ్యత్యాసం ఉంటుందని దీంతో రైతులు ఎమ్మార్వో ఆర్డీవో కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ పలు ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిమ్మయ్య సత్యనారాయణ ఆదోని నియోజకవర్గం కార్యదర్శి బసాపురం గోపాల్ సిపిఐ పట్టణ కార్యదర్శి టీవీ రేష్ మండల కార్యదర్శి ఎల్లప్ప తదితరులు పాల్గొని అధికారులకు వినతి పత్రం సమర్పించారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి..

కర్నూలు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త ప్రతినిధి: రాజకీయ పార్టీల దళిత క్రైస్తవ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకుడు బస్తిపాడు రామకృష్ణారెడ్డి.పిఓపి నాయకులు రత్నం ఏసేపు. రైతుకూలీ రాష్ట్ర నాయకుడు సుంకన్న. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం. సిపిఎం జిల్లా నాయకులు విజయ్. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, కెవిపిఎస్ నగర కార్యదర్శి భాస్కర్ ఎస్డిపిఐ నాయకులు చాంద్ బాషా ముస్లిం మైనార్టీ నాయకులు అమీద్ ఎస్సీ, ఎస్టీ,బీసీ నాయకులు శేష ఫణి. క్రిస్టియన్ నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పును పునః ఈ సందర్భంగా వక్తలు సూచించారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 1950 ప్రకారం మూడు మతాలకు పరిమితం చేశారన్నారు. 1956లో సిక్కులకు, 1990లో బౌద్ధులకు కల్పించారన్నారు. ఈ మూడు మతాలలో మారిన దళితులకు మాత్రమే ఎస్సీ హోదా వర్తిస్తుంది. కానీ క్రైస్తవం ఇస్లాం మతం స్వీకరించిన వారికి ఎస్సీ హోదా వర్తించదని ఏరకంగా అంటారని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆర్టికల్ 76 సంబంధిత ప్రశ్నకు ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం రాజ్యాంగంలోని నిబంధనలు, సమానత్వ భావం, మత స్వేచ్ఛ వంటి అంశాలను పరిగణ లోకి తీసుకోవాలని వారన్నారు. భారతదేశంలో దళితుల చారిత్రకంగా, సామాజికంగా ఆర్థిక వికాసానికి గురైన సంగతి గౌరవకోర్టు పేర్కొంది అని వారన్నారు. సమ దళితుల మత మార్పిడి జరిగినప్పటికీ వారి దళిత క్రైస్తవులుగా మారినంత మాత్రాన వారి వివక్షత, వెనకబడిన పరిస్థితులు మారవు అని వారన్నారు. ఇలాంటి విషయాలను దళిత క్రైస్తవుల విషయమై ఉపాధి అవకాశాలు, రిజర్వేషన్లు వంటి అంశాలను పరిశీలించాలని 1989 ఎస్సీ. ఎస్టీ అట్రాసిటీ చట్టం పేర్కొందని వారన్నారు. 2007లో జస్టిస్ రంగనాథ మిస్రా కమిషన్ ప్రతిపాదించిన నివేదికలో దళితులు క్రైస్తవులుగా మారిన వారిని మతం మారిన కారణంగా 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను సవరించి దళిత క్రైస్తవులను ఎస్సీ హోదా కల్పించాలని సూచించింది అన్నారు. ఇది కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దళిత క్రైస్తవులు, ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించాలని అంశంపై సమగ్ర పరిశీలన కోసం జస్టిస్ బాలకృష్ణ నేతృత్వంలో ఒక కమిషన్ 2022లో వేసిందని వారు అన్నారు. దాని కాలం పరిమితి రెండు సంవత్సరాలు కొనసాగుతూ ఉందని ఆ నివేదిక పరిశీలన అనంతరం తగిన సూచనలపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని. అందువల్ల 2026 మార్చి 24న జరిగిన తీర్పు రాజ్యాంగంలోని ప్రాధాన్య అంశాలను భంగం కలిగించకుండా పరిగణలోకి తీసుకోవాలని వారు సూచించారు. అందుకే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున సమీక్షించాలని అందువల్ల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,1950లో రాష్ట్రపతి జారీ చేసిన రెసిడెన్షియల్ ఆర్డర్ ను సవరించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర నాయకులు బిసన్న నల్ల అన్న అశోక్, సి కుమార్. ప్రసాద్ శైలజ.భీమేశ్వరి కెవిపిఎస్ నాయకులు యేసు రాజు తదితరులు పాల్గొన్నారు..

కళాకారుడు కొణిదేల బిక్షన్న మృతి

నందికొట్కూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: రంగస్థల కళాకారుడు సీనియర్ నటులు కొణిదేల బిక్షన్న(68) సోమవారం తెల్లవారుజామున అకస్మికంగా మృతి చెందారు. దాదాపు 20 సంవత్సరాలుగా కళారంగంలో రాణిస్తూ పౌరాణిక నాటకంలో హరిచంద్ర పాత్రలో రాణించి ఎన్నోవైవిధ్యమైన పాత్రలు వేసి మంచి గుర్తింపు పొందారు. కళారంగ అభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశాడని కళాసమితి అధ్యక్షులు జయరాముడు తెలిపారు. ఆయన లేని లోటు కళారంగానికి తీరని లోటని ఆయన తెలిపారు. కళాకారుడి మృతి చెందిన విషయం తెలియగానే కళాకారులు జయరాముడు, కాల శ్రీను, ప్రాతకోట పక్కీరయ్య, కృష్ణ, దావీద్, పగిడ్యాల పక్కీరయ్య గని, శ్రీను, ఈరన్న, రంగన్న, పార్థీవదేహాన్ని సంధర్శించి పూలమాలు వేసి ఘన నివాళీలు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

ఆలూరులో బిజెపి మన ఊరు.. మన జెండా కార్యక్రమం

ఆలూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: నియోజకవర్గ పరిధిలోని హాలహర్వి, పచ్చరపల్లి గ్రామాలలో బిజెపి శ్రేణులు అత్యంత ఉత్సాహంగా మన ఊరు.. మన జెండా.. కార్యక్రమం నిర్వహించి బిజెపి నేతలు గుమ్మనూరు కమలమ్మ, గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ మాట్లాడుతు స్తానిక ఎమ్మెల్యే తీరుపై మండి పడ్డారు. కేంద్ర నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్త, అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్.నిధులతో జరుగుతున్నాయన్నారు. ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బసవరాజు, మండల కన్వీనర్ బసవరాజు, ఎంపిటీసీలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

నందికొట్కూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: ఈ నెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సంధర్భంగా వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని పివి రావు మాల మహానాడు నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. సోమవారం మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు పట్టణంలోని మిడుతూరు రోడ్డు కూడలీలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను దృష్టిలో పెట్టుకొని పబ్లిక్ మీటింగ్ నిర్వహించుకునేందుకు స్టేజీతో పాటు అన్ని ఎర్పాటు చేయాలని వారు కోరారు. దీనిపై కమీషనర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. మాలమహానాడు నాయకులు డా.డి.వెంకటేష్, బండారి శ్రీను, ఆరే రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులుజాన్, పరిమళరాజు, రాజు పాల్గొన్నారు.

ఘనంగా బిజెపి అవిర్భావ దినోత్సవ వేడుకలు

పత్తికొండ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ అవిర్భావ దినోత్సవం సంధర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కరణం నరేష్ ఆధ్వర్యంలో మన ఊరు.. మన జెండా ఘనంగా సోమవారం స్తానిక తేరు బజార్ మరియు సుంకం గేట్ ప్రాంతాల్లో జెండావిష్కరణ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండి మల్లికార్జున, సేటట్ కౌన్సిలింగ్ మెంబరు పూనా మల్లికార్జున ఈగల్ సెల్ కన్వీనర్ తంబల నాగేష్ పాల్గొని మాట్లాడుతు 1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన బిజెపి నేడు 47 సంవత్సరాల సేవా యాత్రలో దేశంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని తెలిపారు. దేశం ముందు.. పార్టీ తర్వాత-వ్యక్తి చివర అనే సిద్ధాంతంతో కార్యకర్తలు నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అధికార ప్రతినిధి బ్రహ్మయ్య, ఓబిసీ మోర్చా జిల్లా కార్యదర్శి మోర్చా రామాంజ నేయులు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సిసి రంగన్న, కిషోర్ మండల ప్రధాన కార్యదర్శి వీరేష్, కార్యదర్శి పందికోన గోపాల్,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు హారీష్‌నాయక్, పాల్గొన్నారు.

రైతుల భూముల రీ సర్వేలో అవకతవకలు అరికట్టాలి: సిపిఐ

వెల్దుర్తి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : రైతుల భూముల రీ సర్వేలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (సిపిఐ)నాయకులు స్థానిక వెల్దుర్తి పట్టణంలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షులు డి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వారు రైతులతో కలిసి తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో రైతుల భూముల రీ సర్వే చేపడుతున్నారు.చాలా గ్రామాలలో రైతుల సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వలన గ్రామాల్లో భూముల సమస్యలు తగాదాలు జరుగుతున్నాయని వారన్నారు. ప్రతి పేద రైతు ప్రభుత్వ భూమిలో సాగు చేసుకుంటూ ఉన్న రైతుకు డి పట్టా పాసుబుక్కు ఆన్లైన్లో ఎక్కించి రీ సర్వే ద్వారా ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని వారన్నారు.రీ సర్వే గ్రామాలలో తూతూ మంత్రంగా రీ సర్వే చేసి కొంతమంది గ్రామ సర్వేయర్లు రాజకీయ నాయకుల మాటలు విని గ్రామాల్లో సర్వే చేయకుండా కూడా చేశామని చెప్పి రైతులను మోసం చేస్తున్నారు. అలా రైతులను మోసం చేసే సర్వేయర్లను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు అనిల్, రైతు సంఘం నాయకులు సీమోను, మహేష్ పాల్గొన్నారు

బిజెపి 47 వ ఆవిర్భవా దినోత్సవం

ఎమ్మిగనూరు రూరల్,ఏప్రిల్ 6, ప్రభాతవార్త : ఎమ్మిగనూరు పట్టణం,మండల, గ్రామాలలో భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావదినోత్సవం జెండా ఆవిష్కహించి ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణములో బిజెపి పార్టీ కార్యాలయం నందు 47వ ఆవిర్భవా దినోత్సవం ఘనంగా నిర్వహించి కేకే కట్ చేసి స్వీట్స్ తినిపించుకున్నారు.అనంతరం నరేంద్ర మోడీ నాయకత్వం లో దేశం గర్వపడేలా ప్రపంచం మొత్తం భారత్ వైపు చూసేలాఉన్నదని,,పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళి నాయుడు ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయ్ రంగనాథ్ కుటుంబ వారి అనుచరులు,వెల్డింగ్ షాప్ చేనేత వెంకటేష్ వారి మిత్రబృందం,సివిల్ ఇంజనీర్ విజయ్ కుమార్ మిత్రబృందంతో కలసి పార్టీలో జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గురురాజు దేశాయ్ పార్టీలో చేరినవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిచ్చారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు లలిత్ జైన్, పట్టణ అధ్యక్షులు జుబితి దయాసాగర్,నందవరం మాజీ సర్పంచ్ రామన్న గౌడ్ వెంకటాద్రి, బిఎల్ నారాయణ,శివదాసు, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు పద్మావతి పట్టణ మహిళ అధ్యక్షురాలు మాధవి లత న్యాయవాది వడ్డే ఉరుకుంద, శిల్ప స్టేట్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శిలు చేనేత శివ,ఉప్పర రామచరణ్, పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, కాసిం నాయుడు పాల్గొన్నారు.

రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ: ఎమ్మెల్యే

పాములపాడు, ఏప్రిల్ 6, ప్రభాతవార్తః రైతులు పూర్వం నుండి హక్కుగా అనుభవిస్తున్న వారి భూమి రాజముద్రతో టీడీపీ ప్రభుత్వం పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేస్తుందని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని భానకచర్ల గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు టైటిల్ లీడ్ చట్టాన్ని రద్దుచేస్తామని హామి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత ం రాగానే మాట తప్పకుండా టైటిల్‌లీడ్ రద్దుచేసి రాజముద్రతో పాసుపుస్తకాలు అందజేశారన్నారు. గత ప్రభుత్వం టైటిల్‌లీడ్ చట్టంతో రైతులు ఇబ్బందులు పడ్డారని ఇక మీదట ఇలాంటి భయాలు చెందాల్సిన అవసరం లేదని మీ భూమి మీ హక్కు అని తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, తహశీల్దార్ సుభద్రమ్మ, టీడీపీ మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, సొసైటి చైర్మన్‌లు లక్ష్మీకాంత్‌రెడ్డి, గోవింద్, నాయకులు భాస్కర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, మల్లిఖార్జునరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గుమ్మడాపురంలో నీటిశుద్ధి కేంద్రం ప్రారంభం



కొత్తపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్తః కొత్తపల్లి మండలం పెద్ద గుమ్మడాపురం గ్రామంలో ఎంపీ డా.బైరెడ్డి శబరి ఎంపీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన నీటి శుద్ధి కేంద్రాన్ని సోమవారం నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి ప్రారంభించారు. ముందుగా ఆమెకు టీడీపీ సీనియర్ నాయకులు నాగశేషన్న యాదవ్, గ్రామస్థులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సంక్షేమానికి సమతూకంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అటవీసమీపంలో వున్న ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ఎంపీ నిధులతో శుద్ధజల కేంద్రం మంజూరు చేశామని ప్రజల ఆరోగ్యం చాల ముఖ్యమన్నారు. చిన్న, పెద్ద గుమ్మడాపురం గ్రామాల వారు ముసలిమడుగు గ్రామంలో వున్న ఎత్తిపోతల నుండి మరమ్మత్తులు లేక సక్రమంగా నీరు అందడం లేదని ఎంపీ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం అధీనంలోకి తీసుకొని నడిపించాలని ఆ గ్రామ ప్రజలు కోరారు. అలాగే చిన్నగుమ్మడాపురంలో ఆర్ అండ్ రోడ్డు నుండి గ్రామంలోకి సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఆమె దృష్టికి తెచ్చారు. మీ సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎంపీ భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో సివిల్ సప్లయి డైరెక్టర్ మహేష్‌నాయుడు, మాజీ జడ్పీటిసి నాగేశ్వర్‌రావు, గంగన్న, మండల టీడీపీ నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, శివారెడ్డి, రామచంద్రారెడ్డి, చిన్నపుల్లారెడ్డి,మధుసూధన్‌రెడ్డి, శంకర్‌రావు, రఘురామిరెడ్డి, కాంట్రాక్టర్ జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అసుపత్రుల్లో రోగులకు మెరుగైన సేవలు అందించండి

నంద్యాల, ఏప్రిల్ 06, ప్రభాతవార్తప్రతినిధి : నంద్యాలోఉన్న సర్వజన ప్రభుత్వవైద్యశాల్లో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పటిష్ట ప్రనాళికలు రూపొందించుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అన్నారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ ప్రభుత్వం అసుపత్రికి వచ్చే రోగులలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని వైద్యులుకు అదేశాలు జారీ చేశారు. అసుపత్రిలో ఉన్న మొత్తం 84 ఎయిర్ కండీషనర్లలో 29 పని చేయక పోవడము గమనించిన కలెక్టరు వాటిలో మరమ్మత్తులకు అనువైనవి ఎన్నికొత్తగా అవరమయ్యేవి ఎన్ని అన్నదానిపై తోణ అంచనా వేయాలని ఏపి

యంఎస్ఐడిసి ఇంజనీరింగు అదికారులను అదేశించారు. ముఖ్యంగా ఐసియు అపరేషన్ థియేటర్ల్లు పాథాలజీ మరియు మైక్రోబయాలజీ ల్యాబ్‌లల్లో ఏసిలు సమర్దవంతముగా పని చేయడము అత్యవసరమని చెప్పారు. ఈ విబాగాలకు ప్రాదాన్యత ఇవ్వాలని సూచించారు. ఏసిలు తరచూ పాడవ్వడానికి ప్రదాన కారనము తులుపులు లోపాలు ఉన్నాయని గుర్తించి డోర్ క్లోజర్లు ఏర్పాటు చేయాలిని అల్యూమినియం డోర్ల వినయోగాన్ని ప్రోత్సహించాలన్నారు. అలాగే ఏసిల వినియోగంపై అవగాహణ కల్పించేందుకు 24 డిగ్రీల వద్ద ఉంచాలనేసూచనలతో స్టిక్కర్లు ప్రతి చోట ఏర్పాటు చేయాలని అదేశించారు. తక్కువ ఉష్ణోగ్రతల వద్ద వినియోగిన్ని అమలు చేయాలని సూచించారు.

క్రీడాకారులకు ప్రదీప్‌రెడ్డి ఆర్థిక సాయం

– రూ.20 వేలు నగదు అందజేసిన యువనేత

మంత్రాలయం, ఏప్రిల్ 06, ప్రభాతవార్త; నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లోని ఉన్నత పాఠశాల క్రీడాకారులకు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి సోమవారం ఆర్థిక సాయం చేశారు. చిన్న నాగయ్య, వినయ్, నరసింహ అనే క్రీడాకారులకు జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. క్రీడాకారులను ఆదుకునే నిమిత్తం వీరికి రూ.20 వేలు నగదును అందజేశారు. ఈ పోటీలు ఈనెల 20వ తేదీ నుంచి 28వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయ్‌పూర్‌లో జరగనున్నాయి. క్రీడాకారులు ఉన్నతంగా రాణించాలని ప్రదీప్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రవీంద్ర, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

193 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

మంత్రాలయం, ఏప్రిల్ 06, ప్రభాతవార్త; మండలంలోని బూదూరు గ్రామంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ హెచ్.సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ పశువ్యాధి నివారణ పతకం కింద 193 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకడం వల్ల తీవ్రమైన జ్వరం వచ్చి నోటిలో మరియు కాలిగిట్టల మధ్య పుండ్లు ఏర్పడి కొద్దిపాటి ఎండ కూడా రొప్పడం జరుగుతుందని, అలాగే చూడి పశువులు ఈసుకుపోవడం, పాడి పశువుల్లో పాల ఉత్పత్తి సామర్థ్యం మరియు మగ పశువుల్లో పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోతుందన్నారు. దీంతో రైతుకు ఆర్థికంగా నష్టం జరుగుతుందన్నారు. ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో జరుగుతుందని, కావునా రైతు సోదరులు పశువైద్య సిబ్బంది ఆయా గ్రామాలకు వచ్చినప్పుడు తప్పకుండా తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సూగూరు గ్రామీణ పశువైద్య కేంద్రం వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ పి.వరప్రసాద్, అటెండర్ రాముడు పాల్గొన్నారు.

ఆలూరు ప్రాంతానికి వేదావతి ప్రాజెక్ట్ సంజీవిని లాంటిది

– వేదావతి ప్రాజెక్టుపై అత్యవసర స్పందన అవసరం
– కర్నూలు ప్రాజెక్టులను విస్మరిస్తున్న ప్రభుత్వం – డీసీసీ

ఆలూరు,ఏప్రిల్ 6,ప్రభాతవార్త: ఆలూరు మండలంతో సహ పరిసర ప్రాంతాల అభివృద్దికి అత్యంత కీలకమైన వేదావతి ప్రాజెక్ట్ అమలులో జరుగుతున్న తీవ్ర జాప్యానికి మరియు పరిపాలన నిర్లక్ష్యానికి కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. సోమవారం వేదావతి ప్రాజెక్టు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు అనంతరం స్తానిక ప్రభుత్వ వసతి గృహంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పూల రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయ క్రాంతినాయుడు మాట్లాడుతు వేదావతి ప్రాజెక్ట్ ఆలూరు ప్రాంతానికి సంజీవిని లాంటిదన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే వేలాది మంది రైతులకు సాగునీరు అందుతుందని, భూగర్భ జలాల స్థాయి పెరుగుతుందని, కరువు ప్రభావిత ప్రాంతాల అభివృద్దికి దోహదపడుతుందన్నారు. పలుమారులు హామీలు ఇచ్చిన ప్రాజెక్టు పురోగతినిరాశజనకంగా ఉండటం విచారకరమన్నారు. ప్రాజెక్టు ఆలస్యం వల్ల రైతుల పంటలు జీవనోపాది, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఇది ప్రభుత్వ భాధ్యతారాహిత్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోందని, కర్నూలు జిల్లాకు సంభంధించిన కీలక ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని ఆయన ఆరోపించారు. వేదావతి ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై తక్షణ సమీక్ష చేపట్టి ఆలస్యానికి కారణమైన అంశాలను గుర్తించి భాధ్యులపై చర్యలు తీసుకోవాలని డీసీసీ డిమాండ్ చేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టమైన టైమ్‌లైన్ తో ప్రజలకు పారదర్శక సమాచారం అంధించాలని కోరింది. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్‌రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షులు సాంబశివుడు, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ రాఘవేంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, సీనియర్ నాయకులు బంగారు, వీరప్రసాద్, మాజీ జిల్లా కార్యదర్శి కేపీ రహీమ్ బాసా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్, పఠాన్ సద్దాం, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

క్షుద్రపూజలపై పోలీసులకు ఫిర్యాదు

హొళగుంద, ఏప్రిల్ 06, ప్రభాతవార్త; స్థానిక సాయిబన్న దర్గా వెనుక భాగంలో గుర్తు తెలియని వ్యక్తులు చేపట్టిన క్షుద్ర పూజలపై సోమవారం బాధితులు హొళగుంద పోలీసులను ఆశ్రయించారు. ఇటీవలే స్థానిక సాయిబన్న దర్గా వెనుకభాగంలో హొగుందకు చెందిన రాజకీయ నాయకులు, విలేకరులు, మహిళలకు సంబంధించి క్షుద్రపూజలు చేసి భూమిలో పాతి పెట్టిన 23 మంది పాస్ ఫోటోలు బయటపడిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై బాధితులు ఎస్ఐ దిలీప్‌కుమార్‌కు వివరిస్తూ తమ పాస్ ఫోటోల వెనక పేర్లు రాసి అంత్రాలు, తాయత్తులు క్షుద్ర పజలు చేసి భూమిలో పాతి పెట్టారని, దీనివల్ల తమతో పాటు తమ కుటుంబాలు భయాందోళన చెందుతున్నట్లు చెప్పారు. ఇలాంటి వాటికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు ఎస్ఐకు ఫిర్యాదు చేశారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

– బీజేపీ నియోజకవర్గ నాయకులు గుమ్మనూరు కమలమ్మ, గుమ్మనూరు నారాయణ

హాలహర్వి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త; బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని నియోజకవర్గ బీజేపీ నాయకులు గుమ్మనూరు కమలమ్మ, గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మండలకేంద్రమైన హాలహర్వి, పచ్చారపల్లి గ్రామాల్లో సోమవారం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ విధి విధానాలు మరియు అభివృద్ధిని జనాల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తలు, నాయకులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు బసవరాజు, బాపురం మాజీ సర్పంచ్ నాగేంద్ర, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

– నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అదేశించారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌కి ఎనిమిది ఫిర్యాదులు రాగ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈకార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజరు చిన్నరాముడు, ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు, ఎంఈ మనోహర్‌రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, ఆర్వో స్వర్ణలత, టీడ్కో అధికారి డా.పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమణలపై కఠిన చర్యలు

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: రహదారి అక్రమణలను పూర్తిగా తొలగించే దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్నారు. నగరంలోని 21వ వార్డు సంస్కృతి ఉద్యానవనం ఎదురుగా సర్వేనం.612 పరిధిలో రహదారిని అక్రమించి షెడ్లు, దుకాణాలు ఏర్పాటుచేసిన వారిపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నోటీసులు జారీచేశారు. టౌన్ సర్వేయర్ నివేదిక అధారంగా ఈనిర్మాణాలు రహదారి మార్జిన్‌లో ఉన్నట్లు గుర్తించడంతో సంబంధిత అక్రమణదారులకు నోటీసులు అందజేశారు. నోటీసు అందిన తేది నుండి ఏడు రోజుల్లో స్వచ్ఛదంగా అక్రమణలు తొలగించుకోవాలనా న్నరు. లేదంటే నగరపాలకసంస్థ తరుపున అక్రమాలను తొలగించి వచ్చిన ఖర్చులు సంబంధిత వ్యక్తుల నుండి వసూలు చేయడబడుతుందన్నారు. ఈచర్యలు చట్టపరమైన నిబంధనల ప్రకారంచేపడుతున్నట్లు తెలిపారు.

ఘనంగా బిజెపి పార్టీ అవిర్భావ దినోత్సవం

కొత్తపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: మండలంలోని నాగంపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు బోయ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సోమవారం బిజెపి అవిర్భావ దినోత్సవం కార్యకర్తలతో ఘనంగా నిర్వహించి పార్టీ జెండాను అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే శక్తివంతమైన రాజకీయ పార్టీ బిజెపి అని ప్రతికార్యకర్త పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. గ్రామస్థాయి కార్యకర్తల నుండి దేశప్రధానిగా ఎదగల అవకాశం ఇచ్చిన పార్టీ భారతీయ జనతాపార్టీ అని తెలిపారు. ఈకార్య క్రమంలో సీనియర్ నాయకులు సుబ్రమణ్యం, కార్యకర్తలు మోక్షి, వేణుగోపాల్, కర్నూలు బుజ్జి బ్రహ్మనాయుడు, వెంకటేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

శబ్ద కాలుష్యాన్ని తగ్గించాలి : ఎస్ఐ రమేష్‌రెడ్డి..

: డీజే సౌండ్ సిస్టం యజమానులకు అవగాహన..

కోసిగి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : ప్రస్తుత వాతావరణంలో అధిక శబ్ద కాలుష్యం ఎక్కువైందని, ఈ శబ్ద కాలుష్యాన్ని తగ్గించి మంచి వాతావరణానికి దోహదపడాలని ఎస్ఐ రమేష్‌రెడ్డి అన్నారు..సోమవారం కోసిగి మండలానికి చెందిన డీజే నిర్వహకులు, యజమానులతో స్థానిక పోలీసు స్టేషన్ వద్ద సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ రమేష్‌రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పెళ్లీల సీజన్ కావడంతో ప్రతి వివాహంలో డీజే సౌండ్ సిస్టంను వినియోగిస్తున్నారన్నారు.. ఈ డీజే సౌండ్ సిస్టం ద్వారా అధిక శబ్దాలు వచ్చి ప్రజలు, ముఖ్యంగా వృద్దులు, వివిధ పోటీలకు తయారవుతున్న విద్యార్థులకు మరీ ముఖ్యంగా రోగులకు ఈ శబ్దం ఎంతో హాని కలిగిస్తుందన్నారు.. ప్రభుత్వ నియమాలు శబ్ద కాలుష్య నియంత్రణ చట్టం ప్రకారం అనుమతించిన పరిమితులల్లోనే అతి తక్కువ శబ్దంతో వినియోగించాలని సూచించారు.. అలాగే ముందస్తు పోలీసుల అనుమతి తీసుకోవాలని, ఒకవేళ ఎలాంటి పోలీసుల అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టంను నిర్వహిస్తే వాటిని సీజ్ చేయడంతో పాటు నిర్వహకులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కావున ప్రతి శుభ కార్యాలకు, ఉత్సవాలకు, ఇతర కార్యక్రమాలలో డీజే సౌండ్ సిస్టంను ఉపయోగించరాదని సూచనలు చేసారు.. ఇందులో హెడ్‌కానిస్టేబుళ్ల మల్లికార్జునస్వామి, నజీర్, కానిస్టేబుళ్ల శ్రీనివాసులు, షాలెంవలి, తదితరులు పాల్గొన్నారు..

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పున:రుద్ధరించాలి

ఆదోని లీగల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త; భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పున:రుద్ధరించి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌ల నిధులను విడుదల చేయాలని సీఐటీయూ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, పి.ఎస్.గోపాల్ డిమాండ్ చేశారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఏసీఎల్ సురేష్‌బాబుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, పి.ఎస్.గోపాల్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు 2020 నుంచి అమలు చేయకుండా కాలయాపన చేస్తున్ననయన్నారు. ఇప్పటికే 7 సంవత్సరాల నుంచి భవన నిర్మాణ కార్మికులు వివాహ, ప్రసూతి, సాధారణ మరణం, యాక్సిడెంట్ మరణం, పిల్లలకు స్కాలర్‌షిప్‌లు తదితర క్లెయిమ్‌లు రాష్ట్రవ్యాప్తంగా చాలామందికి పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని వెంటనే కూటమి ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగా బిల్డింగ్ రంగంలో పనిచేస్తున్న బేల్దారు, సెంట్రింగ్, కార్పెంటర్, పెయింటింగ్ తదితర కార్మికులకు వెంటనే సంక్షేమ బోర్డును పున:రుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు నాగేంద్ర, వెంకటేష్, ఆదామ్, గిద్దయ్య పాల్గొన్నారు.

వైద్య ఉద్యోగుల డిమాండ్లకు మద్దతు కోరుతూ సమావేశం

కర్నూలు హాస్పటల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : ఈరోజు ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. బాలు నాయక్ ఆధ్వర్యంలో, ఏపీఎన్జీవో అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు వి. జవహర్లాల్ , ప్రధాన కార్యదర్శి ఎం.సి. కాశన్న ని మర్యాదపూర్వకంగా కలిశారు. వైద్య ఉద్యోగుల డిమాండ్లపై ఈ నెల 8 నుంచి 11 వరకు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గాంధీ విగ్రహం ఎదుట నిర్వహించనున్న నల్ల బ్యాడ్జీల నిరసన కార్యక్రమానికి హాజరై మద్దతు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన జవహర్లాల్ , వైద్య ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు తమ సంఘం పూర్తి మద్దతు ఉంటుందని, నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీవోస్ మరియు మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు జలదార : జలదార కీలకం

నంద్యాల, ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి : రాష్ట్రంలో నీటి భద్రతను బలోపేతము చేయడముతో పాటు భూగర్మ జలాల మట్టాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జలదార,జలహారతి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర న్యాయ, ముస్లీం మైనార్టిసంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ చెప్పారు. సోమవారము పాణ్యం మండలంలోని సుగాలిమెట్ల గ్రామంలో నిర్వహించిన జలదార, నీటి భద్రత సాగునీటి సంఘాల బాద్యత కార్యక్రరమంలో మంత్రి కలెక్టరు రాజకుమారిలు కలిసి పనులను ప్రారంబించారు. ఈసందర్భముగా మంత్రి కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అద్వర్యంలో అనంతపురము జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమం 100 రోజు కార్యాచరణ ప్రణిళికగా కొనసాగుతుందని తెలిపారు. చెరువులు, నింపడము ఫిడర్ చానల్సు మరియు వాగుల డిసిల్టింగ్ ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచము ప్రదాన లక్ష్యమని చెప్పారు. పాణ్యం మండలంలో నీటి ఎద్దడి సమస్యల ఉన్నప్పటికి సిమెంటు నగర్ ప్రాంతంపైబాగములో కురిసే వర్షపు నీరు కిందకు చేరి చెరువులు నింపుతుందని వివరించారు.

నీటి వృథా - నీటిని సంరక్షించే బాధ్యత అందరిది

– ఏఈ ఈశ్వర్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకటశివప్రసాద్

హొళగుంద, ఏప్రిల్ 06, ప్రభాతవార్త; నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అని ఏఈ ఈశ్వర్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకటశివప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకటశివప్రసాద్ అధ్యక్షతన నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం రిగింది. ఏఈ ఈశ్వర్ మాట్లాడుతూ సాగునీటి సంఘాల అధ్యక్షులు, పాలకవర్గం సభ్యులు, రైతులు అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం వంద రోజులపాటు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో చెరువుల మరమ్మతు, ఎస్ఎస్ ట్యాంకుల మరమ్మతు, చెరువుగట్లు నిర్మాణం, పిల్ల కాలువలో పూడికతీత వాటి నిర్వహణ బాధ్యత, ముళ్లకంపల తొలగించుట, సాగునీటికి సంబంధించిన అన్ని సమస్యలను ఇందులో పరిష్కరించుకోవచ్చని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా ఉపయోగించుకోవాలని కోరారు. నీరు జీవకోటికి ఎంతో అవసరమని, అందువల్ల నీటి సంరక్షణ కోసం అందరూ నడుం బిగించాలన్నారు. డీపీ 55 కాలువలో పూడికతీత పనులకు పూజ చేశారు. డబ్ల్యూఏ సంఘం చైర్మన్లు ఉస్మాన్, ముసలయ్య, వైస్ చైర్మన్ సిద్దిక్, టీసీ మెంబర్ నాగప్ప, టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అబ్దుల్‌సుభాన్, టీడీపీ నాయకులు ఎం.శ్రీనివాసరావు, దుర్గప్ప, మల్లి, జంబప్ప, మురళి, లష్కర్లు క్రిష్టప్ప, శివ, రైతులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబునాయుడితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

: హొళగుంద – ధణాపురం రోడ్డు నిర్మాణానికి టీడీపీ ఇన్‌చార్జి కృషి అభినందనీయం

హొళగుంద, ఏప్రిల్ 06, ప్రభాతవార్త; మండలకేంద్రమైన హొళగుంద–ధణాపురం రోడ్డు కొన్ని సంవత్సరాలుగా అధ్వానంగా మారిందని, నేడు కూటమి ప్రభుత్వం ఆ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవడం సంతోషంగా ఉందని టీడీపీ సీనియర్ నాయకులు రాజాపంపన్నగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ రాజాపంపన్నగౌడ్, టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, టీడీపీ సీనియర్ ప్రజా నాయకుడు, తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి మాట్లాడుతూ హొళగుంద–ధణాపురం రోడ్డుకు గత ప్రభుత్వంలో పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్వయంగా తానే వెళ్లి ఆర్‌అండ్‌బి రోడ్డు నిర్మాణ అధికారికి విన్నవించిన 15 రోజులకే సీఎం చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి రోడ్డు సమస్యను పూర్తి చేయాలని సీఎం ఆఫీసు నుంచి కాల్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి కృషి కూడా ఉందని తెలిపారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం రోడ్డు, నీటి కొరత వంటి అభివృద్ధి పనులకు శూన్యంగా మారిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబునాయుడు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి సారథ్యంలో గ్రామాల్లో సీసీ రోడ్లు, మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబునాయుడు, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి శివప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హొళగుంద మండల నాయకులు, తెలుగు యువ నాయకుడు, పారిశ్రామికవేత్త అశోక్, హొళగుంద సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు కోనేరు తిప్పయ్య, రైస్‌మిల్ మురళి, మైనార్టీ నాయకులు ఆదాము, తోక వెంకటేష్, జనసేన మండల కన్వీనర్ అశోక్, జనసేన పార్టీ కో కన్వీనర్ వరాల వీరేష్, మల్లికార్జున, బూత్ కన్వీనర్ షాలి అమాన్, ఐటీడీపీ హనుమంతు(జార్జ్), మార్లమడికి భాస్కర్, ఎర్రిస్వామి, గోవిందరాజులు, అబ్దుల్‌సుభాన్, లెజెండ్ సురేష్, ఆలూరు వలీబాషా పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో ఉద్యోగాల పేరుతో.. లక్షల్లో నిరుద్యోగ యువతకు కుచ్చుటోపి..!?

ఆత్మకూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : కష్టపడి ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఇండ్లకే పరిమితమై తల్లిదండ్రులు కలలుగన్న ఆశయం నెరవేర్చలేక ఎంతోమంది నిరుద్యోగులు తమ లక్ష్యాలను చేరుకోవాలని కంప్యూటర్ యుగంలో అత్యధికంగా ముందుకు దూసుకెళ్తున్నారు అయితే కొంతమంది నిరుద్యోగులను టార్గెట్ చేసి కూటమి ప్రభుత్వంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కింద పోస్టులను భర్తీ చేసేందుకు యువత నుండి లక్షల్లో వసలు చేస్తున్న దందాపై ఆత్మకూరులో సంచలనం గా మారుతుంది. కష్టపడి చదివి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులను టార్గెట్ చేస్తూ తల్లిదండ్రులకు ఉద్యోగం పేరుతో కుచ్చుతో ఊపి పెడుతూ లక్షలు రూపాయలు వసూలు చేస్తున్నారు ఈ దందా వెనకాల ఆ కథానాయకుడు ఎవరు తెర వెనకాల ఉండి యువతకు నిజంగానే మోసపూరితంగా ఉద్యోగాల పేరుతో అక్రమ అవస్థలకు పాల్పడుతున్నారా ఉమ్మడి జిల్లాలలో విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న ఆపరేటర్ పోస్టులకు భర్తీ చేస్తామంటూ లక్షలు తీసుకున్న ఆ ఘనులు ఎవరు నెలలు గడుస్తున్న సమయం కాలయాపన చేస్తున్నారే తప్ప ఉద్యోగం మాత్రం ఆ నిరుద్యోగులకు అందని దాక్షగా మారిందని చెప్పవచ్చు. ఆత్మకూరు పట్టణంలో ఇద్దరు నిరుద్యోగులకు విద్యుత్ శాఖలో ఉద్యోగాలు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పిస్తామని చెప్పి లక్షలు వసూలు చేసిన సంఘటన సంచలనంగా మారింది చివరకు విద్యశాఖలో పనిచేస్తున్న ఓ కాంట్రాక్టర్ మా ఫోన్లు కూడా ఎత్తడం లేదు అంటూ లక్షలు వసూలు చేసిన తెర వెనక ఉన్న ఆ కథానాయకుడు చేతులెత్తేసినట్లు సమాచారం చివరకు ఆత్మకూరు విద్యుత్ శాఖ డివిజనల్ పరిధిలో రెండు సబ్ స్టేషన్లలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హామీ ఇచ్చారు చివరకు చూస్తే కాలయాపన జరుగుతుంది తప్ప ఉద్యోగం లేక ఆ నిరుద్యోగులకు నిరాశే మిగులుతుంది. నిరుద్యోగుల తల్లిదండ్రులు కనీసం మేము ఇచ్చిన మా డబ్బులు మాకు తిరిగి ఇవ్వాలని తెర వెనక ఉన్న కదా నాయకుడికి పలుమార్లు చెప్పినట్లు విశ్వసనీయమైన సమాచారం. నిరుద్యోగులకు లక్షల్లో ఉద్యోగాల పేరుతో కుచ్చుటోపి పెడుతున్న తెర వెనుక ఉన్న ఆ కథానాయకులకు అడ్డుకట్ట పడుతుందా లేక ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ఇప్పిస్తామంటూ లక్షల్లో నిరుద్యోగుల నుండి అక్రమ దందాలకు పాల్పడతారా అనే విషయాన్ని వేచి చూద్దాం. ఈ విషయంపై ఆత్మకూరు విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి జయశంకర్ ను ప్రభాతవార్త వివరణ కోరగా.... నందికొట్కూరు ఆత్మకూరు విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ల పరిధిలో ఎలాంటి ఉద్యోగాలు లేవని ఆత్మకూర్ డివిజనల్ విద్యుత్ శాఖ ఈ ఈ జయశంకర్ ప్రభాతవార్త తో మాట్లాడారు. విద్యుత్ శాఖలో ఆపరేటర్ పోస్టులు సబ్స్టేషన్లో ఎలాంటి ఖాళీలు లేవని నిరుద్యోగులు దళారుల చేతిలో నమ్మి మోసపోకుండా లక్షల్లో నష్టపోకుండా యువత మేలుకోవాలని సూచించారు. ఆత్మకూరు ప్రాంతంలో ఇద్దరు నిరుద్యోగులు విద్యుత్ శాఖలో ఉద్యోగాల కోసం లక్షల పోగొట్టుకున్న విషయం మా దృష్టికి రాలేదని ఆత్మకూరు విద్యుత్ శాఖ డివిజనల్ ఈఈ జయశంకర్ తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి - ఇద్దరికి గాయాలు



పాములపాడు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బాయమ్మ (45) మృతిచెందారు. గుర్రప్ప, అంకమ్మలు తీవ్రగాయాలపాలయ్యారు. పాములపాడు ఎస్ఐ తిరుపాలు తెలిపిన వివరాల మేరకు ఆత్మకూరు మండల ం నాగ లూటి గూడెంకు చెందిన బయన్న కుటుంబ సభ్యులు 7 మంది ఆదివారం ఆటలో తర్తూరు జాతరకు వెళ్లి తిరిగి గ్రామానికి వస్తున్న క్రమంలో పాములపాడు మండలం రు ద్రవరం సమీపంలో జాతీయ రహదారి ఫ్లైఓవర్‌పై ఆటో డివైడర్‌కు ఢీకొనడంతో 108 వాహనం ద్వారా ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాయమ్మ మృతిచెందినట్లు నిర్ధారించగా తీవ్రంగా గాయపడిన వారిని కర్నూలుకు తరలించారు. బుజ్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

పోలీస్‌యాక్టు సెక్షన్ 30 అమలు

– సిఐ రమేష్‌బాబు

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీస్‌యాక్టు సెక్షన్30 అమలులోఉన్నట్లు సిఐ రమేష్ బాబు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా గుంపులుగా చేరడం ర్యాలీలు, సభలు, ప్రదర్శనలు నిర్వహించడం నిషేధించబడినట్లు తెలిపారు. అవసరమైతే ముందస్తు పోలీస్ అనుమతి తీసుకోవాలన్నారు. మైకులు, లౌడ్ స్పీకర్ల వినియోగం పరిమితులు ఉన్నాయని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వదంతులు, అపోహాలు పంపకుండా జాగ్రత్తలని హెచ్చరించారు. అదేశాలను ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలుంటాయని తెలిపారు. ప్రజలు సహకరించి మండల పరిధిలోని శాంతిభద్రతలు కాపాడేందుకు ముందుకు రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ర్యాలీలు, సభలు ప్రదర్శనలు నిర్వహించడం మైకులు స్పీకర్ల వినియోగంపై డీఎస్పీ అనుమతి తీసుకోవాలని సిఐ పేర్కొన్నారు.

04 page 6_04 page 6.qxd 06-04-2026 PM 10:43 Page 1

గ్రీవెన్సుపరిస్కారంలో నిర్లక్ష్యం అధికారులపై కలెక్టరు అసహనం

నంద్యాల, ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి

జిల్లాలో ప్రజా పిర్యాదుల పరిస్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న అదికారులపై జిల్లా కెలక్టరు రాజకుమారి తీవ్ర అసహనము వ్యక్తం చేశారు. సోమవారము కలెక్టరేట్‌లోని పిజిఆర్‌యస్ హాలులో నిర్వహించిన సమీక్ష సమావేషములో అదికారుల పనితీరును సమగ్రంగా విశ్లెషించారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 412 మంది అదికారులు పనితీరును ఎపిటి యస్ ద్వారా అంచనా వేయగా 106 మందికి సున్నా మార్కులు రావడము అందోళనకరమని అన్నారు. సంబందిత అదికారులకు షోకాజ్‌నోటీసులు జారి చేయాలని అదేశించారు. సున్నా ర్యాకింగ్ పొందిన అదికారుల్లో రెవెన్యు (తహశీలరుదారు,,సర్వేఅదికారులు) పంచాయతీ(యంపిడివోలు,డిప్యుటి యంపిడిఓలు,పంచాయితీ డెవలప్‌మెంటు అదికారులు) వ్యవసాయ శాఖలో (అసిస్టెంట్ డైరెక్టర్లు) పోలీసు శాఖలో (యస్‌హెచ్‌ఓలు)మున్సపల్ కమీషనర్లు, శానటరీ సూపరువైజర్లు హౌసింగ్‌లో వైద్య అరోగ్య శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, మైనార్టిసంక్షేమ శాఖ మార్కెటింగ్ ,మార్కెఫెడ్ విద్యావాఖ, (యంఈఓలు) రూరల్ డెవలప్మఎంటు డిర్డిఏ,సర్వే ల్యాండ్ రికార్డు శాఖలకు చెందిన అదికారులు ఉన్నారని తెలిపారు.ప్రత్యేకంగా అళ్లగ్డ కొత్తపల్లె కోవెలకుంట్ల పాణ్యం, నందికోట్కూరు మండలాలు మరియు పట్టణ ప్రాంతాలో కొందరు అదికారుల పనితీరు సంతృప్తికరముగా లేదని సూచించారు. అయితే కొందరు అదికారులుప్రజలతో నేరుగా మమేకమై పిర్యాదులను త్వరితగతిన పరిస్కారించడము ద్వారా మంచి పనితీరు కనబరిచారని అబినందించారు. ముఖ్యమంత్రి, ఉపదముఖ్యమంత్రి ఎండార్సు చేసిన పిటీషన్‌ను నిర్లక్ష్యంగా వ్యవహరించడము తీవ్రమైన విషయమని కలెక్టరు చెప్పారు. మొత్తం 35 ముఖ్యమైన అర్జిలు పెండింగులో ఉంచడము లేదాతప్పుడు కారణాలతో మూసివేయడము గమనించినట్లు చెప్పారు. ఈ పిటీషన్‌ను తిరిగి ఓపన్ చేసి వాటిపై జిల్లా స్థాయి లో ప్రత్యక్ష విచారణ కొనసాగుతుందన్నారు. ఈ 35 పిటీషన్‌లో ప్రదానంగ రెవెన్యు (సిపిఎల్‌ఎఉ దేవాదాయ వాఖ (ఎండోమెంటు) అటవీ వాఖ (పిసిసియఫ్) విబిన్న ప్రతిబావంతుల సంక్షేమ శాఖ ఫ్యామిలీ వెల్ఫేర్ ,పంచాయతీ రాజ్ .ఇంజనీరింగు రూరల్ డెవల్‌మెంటె ,పోలీసు శాఖ, సర్వే శ్ రిజిస్ట్రేషన్ వాఖ వాటర్ సోర్సెస్ మున్సుపల్ అడ్మినిస్ట్రేషన్ తదితర శాఖలకు సంబందించి ఉన్నాయని చెప్పారు. సంబందిత అర్డివోలు ఎండోమెంటు అదికారులు అటవీ శాఖ అదికారులు పూర్తి వివరాల తో వ్యక్తిగతంగ హాజరుకావాలని అదేశించారు. వికలాంగ బాలుడికి హౌస్‌సైట్ మంజూరులో జరిగిన అలస్యంపై కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇలాంటి సున్నితమైన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు.

జల సంరక్షణతోనే భవిష్యత్తు భద్రం - ఎమ్మేల్యే గిత్త జయసూర్య

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :

ఆకాశం నుంచి రాలే అమృతాన్నిఒడిసి పట్టేందుకు ప్రభుత్వం సిద్దమైందని, నేలతల్లి గర్భంలోకి నీటిని చేర్చేబ హృహత్తర కార్యక్రమాన్ని అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ప్రారంభించారని ఎమ్మేల్యే గిత్త జయసూర్య అన్నారు. మండలంలోని తంగడంచ చెరువు వద్ద నీటి భద్రతకు సాగునీటి సంఘాల భాద్యత కార్యక్రమంలో భాగంగా సోమవారం చెరువులో పూడికతీత పనులను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పురుద్ధరణకు ప్రభుత్వం వంద రోజులపాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ందన్నారు. భూగర్భ జలాన్ని కనీసం ఒక మీటరు పెంచడమే లక్ష్యంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. భూగర్భ జలాలు 15 మీటర్ల కంటే దిగువన ఉన్న మండలాలను ప్రాధాన్య జోన్లుగా గుర్తిస్తారన్నారు. చిన్న నీటిపారుదల ట్యాంకులు ,నమ్మర్‌స్టోరేజ్ ట్యంకులు, ట్యాంక్ ఫీడర్ ఛానళ్ల పునరుద్ధరణ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మిద్దె నీలమ్మ, తహశీల్థార్లు చంద్రశేఖర్ నాయక్, శ్రీనివాసులు, ఎంపిడిఓలు గోపిక కృష్ణ, చంద్రశేఖర్, సుబ్రమణ్య శర్మ, ధశదజరాం, మైనర్ ఇరిగేషన్ డిఈ మోహన్‌రావు, ఎంఐ ఏఈలు, గౌతమ్, వేదనారాయణ, వీరమ్మ, పిఆర్ఎఈ బషీర్, ఆర్‌డబ్ల్యూ ఏఈ నాగేంద్రబాబు,ఏఓ కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మెన్ పిక్కిలి శ్రీనివాసులు, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మెన్ పరమేశ్వరరెడ్డి,మండల ఉపాధ్యక్షురాలు వెంకట రమణమ్మ, సాగునీటి సంఘం చైర్మెన్ వెంటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, ఏపిఓ రేష్మా తదితరులు పాల్గొన్నారు.

మీ భూమి మీ హక్కు

: పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పగిడ్యాల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ప్రాతకోటలో సోమవారం మీ భూమి మీ హక్కు పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే గిత్త జయ సూర్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం హాయాంలో పబ్లిసిటీ పిచ్చితో జగన్మోహన్ రెడ్డి పాస్ పుస్తకాల మీద సర్వే నెంబర్ రాళ్లపైన ఎక్కడ బడితే అక్కడ ఆయన బొమ్మ వేసుకొని ప్రజల సొమ్మును వృధా చేశారన్నారు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టాదారు పాసుపుస్తకం మీద రాజముద్ర వేసి రైతులకు అందించడం జరుగుతుందని అన్నారు అనంతరం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 52234లు చెక్కును మదన గోపాల్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శివరాముడు ఎంపీడీవో శ్రీమతి సుమిత్రమ్మ మాజీ సర్పంచ్ పిట్టల శేషమ్మ మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు చంద్రేస్ , రైతులు, గ్రామ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

తృటిలో తప్పిన ప్రమాదం

: రోడ్డు ప్రమాదంలో బాలుడికి గాయాలు

పగిడ్యాల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

పగిడ్యాల గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ దంపతులు సోమవారం హైదరాబాద్ కు కారులో బయలుదేరారు. నందికొట్కూరు సమీపం లో రైస్ మిల్లు వద్ద రోడ్డు వెంట పక్షి నడుస్తూ వస్తుండగా తప్పించేందుకు పోవడంతో అదుపుతప్పి కారు లోయలో పడింది .ఈ సంఘటనలో చిన్నారి హేమంత్ కు కుడి భుజం ప్యాక్చర్ అయింది. హైదరాబాదులో ఉన్న తమ బంధువులకు నారాయణ వివాహానికి సంబంధించిన కార్డులను ఇవ్వడానికి చేస్తానని చెప్పడంతో కార్లో వెనుకభాగం లో విష్ణువర్ధన్ ఎక్కించుకొన్నారు. ఈ సంఘటనలో కుడి భుజం ప్యాక్చర్ అయిన చిన్నారి హేమంత్ ను చికిత్స నిమిత్తం కర్నూల్లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. నారాయణ కు తలకు గాయం కావడంతో స్థానిక నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పెను ప్రమాదం నుంచి బయట పడ్డామని విష్ణువర్ధన్ తెలిపారు.పక్షిప్రాణం కాపాడేందుకు ప్రయత్నం చేసిన విష్ణువర్ధన్ ప్రాణాలకు ముప్పు తెచ్చుకున్నారని ఏది ఏమైన ప్పటికీ ప్రాణం నష్టం మాతం జరగలేదని స్థానికులు తెలిపారు.

సర్వేయర్ పై కలెక్టర్ ఆగ్రహం

: సర్వే సర్టిఫికేట్ జాప్యంకు ఇంక్రిమెంట్స్ కట్‌ఐవీఆర్ఎస్ నెగెటివ్

ఫీడ్‌బ్యాక్ - విఆర్వో సస్పెన్షన్

కర్నూలు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త :

జిల్లాలో ప్రజా సేవలలో నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి స్పష్టం చేశారు. సర్వే సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఆలస్యం, అలాగే ఐవీఆర్ఎస్ ద్వారా వచ్చిన నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కౌతాళం1 సచివాలయానికి చెందిన గ్రామ సర్వేయర్ డి. విజయ్ ఐదుగురు అర్జీదారులకు ఎఫ్‌లైన్ దరఖాస్తులపై సర్వే సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు గుర్తించారు. దీనిపై సీసీఏ నిబంధనల ప్రకారం అతనికి రెండు ఇంక్రిమెంట్లు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా, కౌతాళం మండల సర్వేయర్ ఎన్.ఎం. బసవరాజయ్య గ్రామ సర్వేలపై సమగ్ర పర్యవేక్షణ నిర్వహించడంలో విఫలమైనందుకు అతనిపై చార్జెస్ ఫ్రేమ్ చేసినట్లు తెలిపారు. ఇక ఐవీఆర్ఎస్ ద్వారా వచ్చిన నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా హోలహర్వి మండలం గూళ్యం॥ గ్రేడ్ 1 విఆర్వో, అలాగే నిట్రవట్టి ఇంచార్జి విఆర్వో టి.వి. నాగరాజును సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు సమయానికి, పారదర్శకంగా సేవలు అందించడం ప్రతి అధికారికి బాధ్యత అని, నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై ఇలాంటి చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ హెచ్చరించారు.

టిడిపి కార్యకర్త మృతి

చాగలమర్రి, ఏప్రిల్ 5

ప్రభాతవార్త:

మండలం గోడిగనూరు గ్రామ టీడీపీ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు నరసింహుడు గుండె పోటుతో ఆదివారం అర్ధరాత్రి సమయంలో అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న నంద్యాల జిల్లాపార్లమెంటు బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు యాదవ్ గ్రామానికి చేరుకొని నరసింహుడు మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి భూమా కుటుంబం అన్ని వేళలా మీకు రక్షణగా ఉంటుందని ధైర్యం చెప్పారు. టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు. టైలర్ భాష, కశినేని ఓబులేసు, సురేంద్ర, మోహన. హరి తదితరులు సంతాపం తెలిపారు.

మార్కెట్ యార్డులోఉన్న షాపులను వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలి

: రైతులకు ఇచ్చే సబ్సిడిలు, మహిళల రుణాలపై ఆరా..

నంద్యాల, ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి :

నంద్యాల పట్టణంలోని టెక్కె ప్రాంతములో ఉన్న వివిద సహకార సంస్థలను న్యాయ, ముస్లీంమైనార్టి శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ సందర్శించారు. సోమవారము ఉదయం మంత్ర ఇయన్‌యండి ఫరూక్ ఉన్నటుండి నంద్యాల టెక్కె ప్రాంతములో ఉన్న మార్కెట్ యార్డులో పరిదిలో ఉన్న దుఖాణాలను తనికీ చేశారు అక్కడ శిల్పా మహిళా సహకార్, శిల్పారైతు సమాఖ్య,శిల్పా సూపరుమార్కెట్ మరియు నందిరైతుసమాఖ్యను తనికీ చేవారు. ఇక్కడ షాపులన్నింటిని కలియతిరుగుతూ రైతులకు అందిస్తున్న సబ్సిడీలుమహిళలకు మంజూరు చేస్తున్న రుణాలు మరియు సామాన్య ప్రజలకు నిత్యవసర సరుకులపై ఇస్తున్న డిస్కౌంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుము ఈ షాపుల లీఉ గడువు ముగిసిందున వాటిని నిర్వహిస్తున్న వారు వెంటనే మార్కెట్ యార్డు షాపులను అప్పగించాలని మంత్రి ఫరూక్ అదేశించారు,. ప్రస్తుమతు ఒక్కోక్క షాపుకు కేవలము రూ 2700 మాత్రమే అద్దె చెల్లిస్తున్నారు. ఇది వాస్తవ మార్టెక్ ధర కంటే చాలా తక్కువ ఇదే ప్రాంతములో ఎదురుగా ఉన్న షాపులు అద్దె రూ 15000నుండి రూ 20000వరకు ఉందని ప్రభుత్వం అదాయానికి గండి పడకుండా ఉండేందుకు వీటిని వెంటనే హ్యాండోవర్ చేయాలని అయన చెప్పారు. ప్రభుత్వం నిబందనల ప్రకారము మార్కెట్ యార్డు అస్తులను సక్రమంగా వినియోగించుకోవాలని లీజుదారులు సహకరించాలనిమంత్రి సూచించారు. ప్రభుత్వఅస్తులు ప్రజల ప్రయోజనాల కోసం ఉపయోగపడాలని టెక్కె ప్రాంతంలోని ఈ షాపుల లీజు గడువు ఎప్పుడో ముగిసిపోయిందని ప్రస్తుతము ఇక్కడ ఒక్కో షాపుకు కేవలము రూ 2700మాత్రమే అద్దె చెల్లించడము గమనార్హం అన్నారు. సరిగ్గా వీటికి ఎదురుగా ఉన్న ప్రవేటు షాపుల బాడుగలు రూ 15000,నుండి రూ 20000 పలుకుతున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో అతి తక్కువ అద్దెకు ప్రభుత్వ షాపులను కొనసాగించడము వల్ల మార్కెట్ యార్డు అదాయానికి బారీగా గండి పడుతోందని తెలిపారు. కాబట్టి లీజుదారులు వెంటనే స్పందించి ఈ షాపులను మార్కెట్ యార్డు అదికారులకు హ్యాండోవర్ చేయాలని అదే విదముగా రైతులకు ఇచ్చే సబ్సీడీలు మహిళలకు ఇచ్చే రుఫాలు మరియు ప్రజలకు నిత్యవసర వస్తువులపై ఇచ్చే రాయితీలు క్షేత్రస్థాయిలో అర్హులకు సక్రమంగా అందుతున్నాయో లేదో అదికారులు పర్యవేక్షించాలని మంత్రి అదేశాలు జారీ చేశారు.

రైతులు ముందడుగు వేయాలి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

పగిడ్యాల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :

వ్యవసాయ అనుబంధ రంగాల్లో ముచ్చు మర్రి రైతులు ముందడుగు వేయాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సదస్సును ఒక నూతన అధ్యాయంగా రైతులు భావించి దేశం గర్వించేలా వ్యవసాయం, అనుబంధ రంగాలలో ముచ్చుమర్రి రైతులు ముందడుగు వేయాలని బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ముఖ్య అతిథులుగా ఢిల్లీ నుండి వచ్చిన వ్యవసాయ అనుబంధ రంగాల కన్సల్టెంట్ శ్రీమతి జాలి బార్ల మాట్లాడుతూ ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ ఆధారంగా చేసుకుని లాభసాటిగా వ్యవసాయం అనుబంధ రంగాలను చాలా భాగా రైతులు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు వ్యవసాయ అనుబంధంగాలై నా పాడి పరిశ్రమ ఫిషరీస్ పరిశ్రమలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఏడిఏ, పగిడ్యాల మండల వ్యవసాయ అధికారి మురళీధర్, పశువర్ధక శాఖ అధికారి వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

బైర్లూటి ప్రాథమిక వైద్యశాలలో.. సిబ్బందిపై దాడి..!?

: ఆలస్యంగా వెలుగులోనికి వచ్చిన వైనం.

: దాడి ఎందుకు జరిగిందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆరోగ్యశాఖ ఉద్యోగులు.

ఆత్మకూరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మానవునికి ప్రాణం పోసేది ఒక వైద్యునికే సాధ్యమవుతుంది. వైద్యునికి ప్రాణం మీదికి వచ్చిన ప్రాణాలను పణంగా పెట్టి ఒక ప్రాణాన్ని కాపాడాలని లక్ష్యంతో వైద్య వృత్తిలో ముందుకు వెళ్తున్న నేపథ్యంలో నల్లమల్ల అటవీ ప్రాంతంలోని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందిపై దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ సిబ్బందిపై దాడి చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది అసలు ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏం జరుగుతుంది అనే విషయాలు పూర్తిగా తెలుసుకోవాల్సి ఉన్నప్పటికీ ప్రాణాలను పణంగా పెట్టి చెంచు గిరిజనులకు ఆరోగ్య జాగ్రత్తలపై విధుల పట్ల ఆరోగ్య శాఖ అధికారులు ఇక్కడే కూడా నిర్లక్ష్యం చేయకుండా నిత్యం వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు అయితే ఈ వైద్యశాలలో ప్రతినిత్యం చెంచు గిరిజనుల తాకిడి 24 గంటలు ఉంటూనే ఉండడం అందరికీ తెలిసిన విషయం అయితే వైద్యశాలలో సిబ్బందిపై అధికారులే దాడి చేస్తున్నారా లేక విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై దాడికి పాల్పడింది ఎవరు అనే సంఘటన తెలియాల్సి ఉంది. బైర్లుటి ప్రాథమిక ఆరోగ్య శాఖలో విధి నిర్వహణలో ఉంటున్న ఉద్యోగులకు రక్షణ కరువైందని చెప్పవచ్చు మరోవైపు గిరిజనుల ప్రాణాల కోసం నిత్యం వైద్య సేవలు అందించడంలో బైర్లుటీ ప్రాథమిక వైద్య కేంద్రం ఆదర్శంగా నిలిచింది. ఈ విషయంపై బైర్లుటి ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ ను ప్రభాతవార్త సోమవారం వివరణ కోరగా.... బైర్లూటి ప్రాథమిక వైద్యశాలలో సిబ్బందిపై దాడి చేసిన సంఘటన నిజమేనని అన్నారు. ఈ వైద్యశాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఓ సిబ్బందిపై చెంచు గిరిజనులు మద్యం సేవించి దాడి చేసిన సంఘటన చోటు చేసుకుందని తెలిపారు ఈ విషయాన్ని జిల్లా ఆరోగ్యశాఖ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ సోమవారం ప్రభాతవార్తతో చరవాణి ద్వారా మాట్లాడటం జరిగింది.

నిర్ణీత గడువులోగా ప్రజా పిర్యాదులు పరిస్కరించాలి

నంద్యాల, ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి

ప్రజా పిర్యాదులను ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణత గడువులోగా వాటిని పరిస్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు రాజకుమారి అదికారులకు అదేశాలు జారీ చేశారు. సోమవవారము కలెక్టరేట్లఒని పిజిఆర్‌యస్‌లో నిర్వమించిన ప్రజా సమస్యల పరిస్కర వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి అర్జిలు స్వీకరించారు. కార్యక్రమంలో ట్రైనింగ్ డిప్యుటి కలెక్టరుతోగటి ప్రియాంక జిల్లా అదికారులు తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా ప్రజా పిర్యాదులను నాణ్యతతో పరిస్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యతనిస్తోందని అందుకు అదికారులుకూడా ప్రత్యేక శ్రద్ధ తో అర్జీలను పరిస్కరించాలన్నారు. రీఓవన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిపస్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిదుల ద్వారా వచ్చే వినతులపై ప్రత్యేక దృష్టి సారించి వాటికి తొలి ప్రాదాన్యంతో పరిపస్కరించాలని అదికారులను కలెక్టరు అదేశించారు. పిజిఆర్‌యస్ కార్యక్రమం ద్వారా 263 దరఖాస్తులు స్వీకరించడము జరిగిందన్నారు.

రెవెన్యు క్లిక్స్ ద్వారా 141 అర్జిలు

భూసమస్యలను సమగ్రంగా పరిస్కరించేందకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవున్యు క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని కలెక్టరు తెలిపారు. ఈక్లినిక్ ద్వారా భూసమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించివేగంగా పరిస్కరించే అవకాశము ఉందన్నారు. రెవెఉన్యు క్లినిక్ ద్వారా మొత్తం 141 దరఖాస్తులు స్వీకరించగా వాగిలో రెవున్యు గ్రామ వర్డు సచివాలయసేవలకు సంబందించినవి 4 అడంగల్ సవరణకు సంబందించినవి 11, ముక్కలు భూముల క్రమబద్దీకరణ22, ఏ భూములకు సంబందించినం॥ 17,అన్‌లైన్ భూములు భేఅక్రమణ లకు సంబందించి 12, రెవున్యు కోర్టు విచారణ అర్‌ఓఆర్‌కు 28, సర్వే రీ సర్వేలకు 63, దేవాదాయ వక్ఫ్ భూములకు సంబందించిన చెప్పారు.

ఆత్మకూరు మండలానికి చెందిన వీరంరెడ్డి రామచంద్రారెడ్డి తనకున్న యాదస్థిని తన కుమారులు పేరున ప్రాయమదు జరిగింది.వారు ఇప్పుడు తన బాగోలు చూడమదము లేదని జిల్లా కలెక్టరు పిర్యాదు చేశారు.సీనియర్ సిటిజన్‌చట్టం ప్రకరాము తగు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు అర్డిటకు కలెక్టరు అదేశాలు జారీ చేవారు.

రైతుల దాహర్తి తీర్చేందుకు ఉచిత చల్లని మంచినీటి కేంద్రం

నంద్యాల, ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి

మార్కెట్ యార్డు వచ్చే రైతుల దాహర్తి తీర్చేందుకే చలివేంద్రమును ఏర్పాటు చేశామని రాష్ట్ర న్యాయ ముస్లీమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ చెప్పారు.సోమవారము నంద్యాల మార్కెట్ యార్డు నందుకు ఉచిత మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి యన్‌యండి ఫరూక్ లాంచనంగా ప్రారంబించిరు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత అదికముగా ఉందని వాటిని తట్టుకునేందుకు ప్రతి ఒక్కరు చల్లని నీటి కోరుకుంటారని చెప్పారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ యార్డుకు గ్రామీణ ప్రాంతాల నుండి పేద, మద్యతరగతి సన్నకారు రైతులు నిత్యము వస్తుంటారని చెప్పారు. అలాగేఇక్కడ చాలా దుకాణాల సముదాయాలు ఉన్నాయనపి చెప్పారు. వీరందరి దాహార్తి తీర్చడానికి ఈ ఉచిత చల్లని మంచినీటి ప్రారంబించామని చెప్పారు.

అనారోగ్య బాధితులకు ఇందిరారెడ్డి ఆర్థిక సహాయం

బనగానపల్లె, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:

పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఏడుగురికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరారెడ్డి తన సొంత నిధులతో ప్రతి నెలా రూ.3,000 చొప్పున పెన్షన్ అందిస్తున్నారు. ఈ పెన్షన్‌ను మండలంలోని కైప గ్రామానికి చెందిన ముగ్గురు, సంకలాపురం గ్రామానికి చెందిన ఇద్దరు, చెరువుపల్లె మరియు కొలిమిగుండ్ల గ్రామాలకు చెందిన ఒక్కొక్కరు చొప్పున పొందుతున్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు..

నీటి భద్రత పై వందరోజుల కార్యక్రమానికి శ్రీకారం

: భూమి పూజ చేసిన టిడిపి నేత నరవ రమాకాంత్ రెడ్డి

: పెద్దకడబూరు, ఏప్రిల్ 6

ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత వందరోజుల కార్యక్రమానికి సోమవారం టిడిపి నేత డీసీ చైర్మన్ నరవ రమాకాంత్ రెడ్డి, టిప్పు సుల్తాన్ లు ఎల్ఎల్సి కాలుమవపై భూమి పూజ చేసి పనులకు శ్రీకారం మట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ జలాలు పెంచేందుకు వందరోజుల ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఎల్ఎల్సీ కాలువలు డిస్ట్రిబ్యూటర్ కాలువలో ముళ్ళ కంపలు చెత్తచెదారం తొలగించి మరమ్మత్తు పనులు చేపట్టి నీటిని వృధాగా పోకుండా కాపాడవలసిన బాధ్యత ఎల్ఎల్సి అధికారులపై ఉందన్నారు కాలువలు ద్వారా వెళ్లే నీరు రైతులకు అవసరాలకు అనుగుణంగా వాడుకునే విధంగా చర్యలు చేపట్టాలని అలాగే వంకలు చెరువుల్లో నీటిని నిల్వ ఉంచి భూగర్భ జలాలు పెంపొందించాలన్నారు కాలువగట్లపై రోడ్లు వేయాలన్నారు ఈ వందరోజుల ప్రణాళికలో అన్ని పనులు చేపట్టి భూగర్భ జలాలు మూడు మీటర్ల లోతులో ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు సత్య గౌడ్ ఎల్ ఎల్ సి అధికారులు మేస్త్రీలు, లస్కార్లు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

చాగలమర్రి మండలం ప్రత్యేక అధికారుల నియామకం

చాగలమర్రి ఏప్రిల్ 6 ప్రభాతవార్త :

చాగలమర్రి మండలంలోని 19 గ్రామ పంచాయతీలలోని పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల ఐదేళ్ల పదవీకాలం ముగియడంతో జిల్లా కలెక్టర్ రాజా కుమారి ఘనియా ప్రత్యేక అధికారులను నియమించినట్లు తాహిర్ హుస్సేన్ ఎంపీడీవో ఎఫ్ ఎ సి తెలిపారు. అందులో భాగంగా మండల తహసీల్దార్ విజయ్ కుమార్ కు మళ్లీ వేముల, గోట్లూరు, కలుగోట్లపల్లి, బ్రాహ్మణపల్లి, పెద్ద బోధనం, కే పి తండా, చిన్న వంగలి, పెద్ద వంగలి గ్రామాలకు ప్రత్యేక అధికారిగా కేటాయించగా మేజర్ గ్రామపంచాయతీ చాగలమర్రి, ముత్యాలపాడు, గొడిగనూరు, నేలంపాడు మద్దూరు, వనిపెంట, తోడేళ్లపల్లె, చిన్న భోదనం గ్రామ పంచాయతీలకు డిప్యూటీ తాహెర్ హుస్సేన్ కు నియమించారని ఆయన తెలిపారు. మేరకు వారి కేటాయించిన గ్రామాలలో అధికారాలు, బాధ్యతలు స్వీకరించారు. అభివృద్ధి మంచినీటి కొరత పరిపాలన సౌలభ్యం వేగవంతం వారి పర్యవేక్షణలో చేయడం జరిగింది